


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపుటి : 03 సంచిక : 125 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, ఆదివారం 15-06-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

### కూటమి ఏడాది పాలనపై

## వైఎస్సార్‌సీపీ బుక్ రిలీజ్

**కూటమి ఏడాది పాలనంతా విధ్వంసమే.**

ఏపీలో కూటమి ప్రభుత్వ ఏడాది విధ్వంస పాలనపై వైఎస్సార్‌సీపీ బుక్ రిలీజ్ చేసింది.

. జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం పేరుతో పుస్తకాన్ని పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి విడుదల చేశారు.



తాడేపల్లి: ఏపీలో కూటమి ప్రభుత్వ ఏడాది విధ్వంస పాలనపై వైఎస్సార్‌సీపీ బుక్ రిలీజ్ చేసింది.

### కూటమి అధికారంలోకి

## వచ్చి ఏడాది పూర్తి

**ప్రమాద వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు.**

రాబోయే కాలంలో మరిన్ని సంక్షేమ పథకాలు

ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలన దిగ్విజయంగా సాగిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.

క్యాంపు కార్యాలయంలో కూటమి పాలన ప్రారంభమై విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు నిర్వహించారు.



ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలన

### ఆ పార్టీ కార్యకర్తలు

## సీఎంను నమ్మొద్దు



- కాంగ్రెస్ పార్టీ వాళ్లు రేవంత్‌ను నమ్మొద్దని.. కాంగ్రెస్‌ను ఖతం చేసి ఆయన బీజేపీలోకి పోతారని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు.
- మంత్రుల శాఖల కేటాయింపు కోసం, కాంగ్రెస్ పార్టీ అధినేతల అపాయింట్ దొరక్క రెండు రోజులుగా ఢిల్లీలో పడిగాపులు కాసి ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారని అన్నారు.
- గల్లీలో గలీజ్ దందాలు చేస్తూ.. ఢిల్లీలో గులాం గురిచేస్తున్నట్లు ఆయన తీరు ఉందని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ వాళ్లు రేవంత్‌ను నమ్మొద్దని.. కాంగ్రెస్‌ను ఖతం చేసి ఆయన మిగతా 2లో

### భారత పౌరుడు గర్వించేలా

## బీజేపీ ప్రభుత్వ పనితీరు

ఈ ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కుతుంది

మోదీ పాలనలో దేశం గర్వించేలా అభివృద్ధి జరిగిందన్న ఈటల

ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో నాలుగో స్థానానికి తెచ్చామని వ్యాఖ్య

కేంద్ర నిధులపై రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందని మండిపాటు



భారత పౌరుడు గర్వించేలా ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో కేంద్ర ప్రభుత్వ పనితీరు ఉందని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.శామీర్ పేట్ లోని ఆయన నివాసంలో మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం 11 సంవత్సరాల సుపరిపాలనపై మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. 2014 సంవత్సరానికి ముందు దేశ ఆర్థిక పరిస్థితి చాలా దారుణంగా ఉండేదన్నారు. దేశ అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యమని దేశ ప్రజలు బీజేపీ కి పట్టం కట్టారని, ప్రజల నమ్మకాన్ని బీజేపీ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు.భారత పౌరుడు గర్వించేలా మిగతా 2లో

ఢిల్లీలో కేవలం కర్ణాటకలో కులగణనపై మాత్రమే చర్చించాం

డిప్యూటీ సీఎం, పీసీసీ చీఫ్ లేకుండా శాఖలపై చర్చ ఎలా ఉంటుంది?

మీడియాతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

తాను ఉన్నంతకాలం కాంగ్రెస్‌లోకి కేసీఆర్ కుటుంబాన్ని రానివ్వనని వ్యాఖ్య

'కర్ణాటకలో చేపట్టే కులగణన అంశంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో చర్చించేందుకే ఢిల్లీకి వచ్చా.

రాష్ట్రంలో మంత్రులకు శాఖల కేటాయింపుపై పెద్దగా చర్చ జరగలేదు.

డిప్యూటీ సీఎం, పీసీసీ అధ్యక్షుడు లేకుండా శాఖల కేటాయింపుపై ఎలా చర్చిస్తాం? తెలంగాణ చేసింది కేవలం కులగణన సర్వే మాత్రమే కాదు.

సామాజిక, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, ఉపాధి, విద్య అంశాల సర్వే.

రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి వ్యక్తిగత డేటా పూర్తిగా మా వద్ద ఉంది.

### సామాజిక న్యాయంతో

## కేబినెట్ కూర్పు

**ఏకకాలంలో ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర, దక్షిణ భాగాల నిర్మాణం?**

**దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం.. రీజినల్ రింగు రోడ్డుపై సీఎం సమీక్ష**

**దక్షిణభాగం అలైన్‌మెంట్‌పై కీలక సూచనలు**

**త్వరలో కేంద్రానికి నివేదిక**

**కేంద్రం ఆలస్యం చేస్తే హెచ్‌ఎండీఏతో నిర్మాణంపై ఫోకస్..!**

సామాజిక న్యాయానికి పెద్దపీట వేసే పార్టీగా స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ 42 శాతం రిజర్వేషన్లను పార్టీ పరంగా అమలు చేస్తాం. ఈ మేరకు ఇతర పార్టీలను కూడా కోరతాం. కేంద్రం ఆమోదిస్తే అధికారికంగానూ అమలు చేస్తాం.కులగణన ఆధారంగా నిమ్న వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించే విషయమై జస్టిస్ సుదర్శన్‌రెడ్డి



'కర్ణాటకలో చేపట్టే కులగణన అంశంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో చర్చించేందుకే ఢిల్లీకి వచ్చా. రాష్ట్రంలో మంత్రులకు శాఖల కేటాయింపుపై పెద్దగా చర్చ జరగలేదు. డిప్యూటీ సీఎం, మిగతా 2లో

### చేనేత కళా

## నైపుణ్యం అద్భుతం



- పోచంపల్లి చేనేత ఉత్పత్తులు కేవలం సంప్రదాయ క్రమంలో ఉండకుండా, దేశవ్యాప్తంగా ఖ్యాతి పొందే స్థాయికి ఎదిగాయని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు.
- ఆయన భూదాన్ పోచంపల్లి టూరిజం పార్కును సందర్శించి మగ్గాలపై చేనేత ప్రక్రియను స్వయంగా పరిశీలించారు.

పోచంపల్లి చేనేత ఉత్పత్తులు కేవలం సంప్రదాయ క్రమంలో ఉండకుండా, దేశవ్యాప్తంగా ఖ్యాతి పొందే స్థాయికి ఎదిగాయని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. ఆయన భూదాన్ పోచంపల్లి మిగతా 2లో

## ఏ క్షణంలోనైనా ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు..



ట్రంప్ చెప్పినా వెనక్కి తగ్గబోం

పశ్చిమాశియాలో యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్‌పై దాడి చేసేందుకు ఇజ్రాయెల్ సిద్ధమైంది.

జెరుసలేం: పశ్చిమాశియాలో యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్‌పై దాడి చేసేందుకు ఇజ్రాయెల్ సిద్ధమైంది. ఈ క్రమంలో ఏ సమయంలోనైనా మిగతా 2లో

## అదో ప్రమాదకరమైన ప్రాంతం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు.

మధ్య ప్రాచ్యం నుంచి తమ దేశ సిబ్బందిని వెనక్కు రప్పిస్తున్నట్లు ప్రకటించారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. మధ్య ప్రాచ్యం నుంచి తమ దేశ సిబ్బందిని వెనక్కు రప్పిస్తున్నట్లు ప్రకటించారు. మిగతా 2లో

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికరం



- లండన్ వెళుతున్న విమానం కూలిపోవడం ఊహించలేమని పవన్ కల్యాణ్ వ్యాఖ్య
- 242 మందితో వెళుతున్న విమానం టేకాఫ్ అయ్యాక ప్రమాదం
- వైద్య కళాశాల వసతి భవనాలపై కూలడం మహా విషాదమన్న పవన్ మిగతా 2లో

కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై సీఎం చంద్రబాబు మీడియా సమావేశం

వైసీపీ కుట్రలతో రాష్ట్రాన్ని అతలాకుతలం చేయాలని చూస్తోందని ఆరోపణ

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం

అమరావతిపై వ్యాఖ్యలు, పొదిలి ఘటనలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎం

ఇప్పటివరకు తన మంచితనమే చూశారని, ఇకపై ఉపేక్షించబోనని తీవ్ర హెచ్చరిక

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాడు ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.

రాష్ట్రంలో ప్రజా భద్రత, శాంతిభద్రతలకు ఎవరు విఘాతం కలిగించినా చూస్తూ ఊరుకునేది లేదని తీవ్రంగా హెచ్చరించారు.

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం నాడు ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా భద్రత, శాంతిభద్రతలకు ఎవరు విఘాతం కలిగించినా

### బాధ్యత లేకుండా వేలమందిని వెంటేసుకుని వెళ్లి

## పొదిలిలో హంగామా చేశారు

**పొగాకు రైతులకు క్వింటాకు రూ.12 వేలు ఇస్తున్నాం**

**శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు**



చూస్తూ ఊరుకునేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. వైసీపీ హయాంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందే కాకుండా, ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. "ఇప్పటివరకూ నా

## 'చంద్రబాబు ఒక నియంతలా వ్యవహరిస్తున్నారు'



- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక నియంతలా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ధ్వజమెత్తారు.
- కూటమి ప్రభుత్వం అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి, హామీలను అమలు చేయాలనే గొంతులను మాత్రం ఏడాదిది నొక్కేస్తున్నారని మండిపడ్డారు.

## ఏ క్షణంలోనైనా ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు..

ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయొచ్చంటూ అమెరికన్ మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి. అయితే, ఈ దాడి ఆపాలంటూ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కోరారు. నెతన్యాహు మాత్రం ఇరాన్‌పై దాడి విషయంలో వెనక్కి తగ్గబోమని తేల్చేశారు. ఈ నేపథ్యంలో, అమెరికా ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇజ్రాయెల్ త్వరలోనే ఇరాన్‌పై దాడి చేయనుందని.. ఈ దాడి అమెరికా అనుమతి లేకుండానే జరిగే అవకాశం ఉందని వాషింగ్టన్ పోస్ట్ కథనంలో పేర్కొంది. ఇరాన్- అమెరికాల మధ్య అణు ఒప్పందంపై చర్చలు జరగాల్సి ఉంది. ఆ చర్చలు విఫలమైతే ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయనున్నట్లు కథనాలు హైలెట్ చేస్తున్నాయి. ఈ క్రమంలో ఇరాన్‌లో ఉన్న అమెరికన్లు తిరిగి సొంత దేశం వచ్చేయాలంటూ ట్రంప్ పిలుపునిచ్చారు. అక్కడి నుంచి అమెరికన్ సిబ్బందిని తరలించే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ప్రముఖ మీడియా హౌస్ ఆక్సియోస్ నివేదిక ప్రకారం.. ఇరాన్‌తో అమెరికా అణుఒప్పందం కుదుర్చుకునేందుకు గత కొంత కాలంగా చర్చలు జరుపుతూ వస్తోంది. తాజాగా జరిపే చర్చలు విఫలమైతే.. ఇరాన్‌పై దాడి చేసేందుకు ఇజ్రాయెల్ ప్రధాని ట్రంప్ అనుమతి కోరనున్నారు.ఇజ్రాయెల్ హెచ్చరికలపై ఇరాన్ సైతం అదే రీతిలో బదిలిస్తోందని ఆదేశ ఇరాన్ రక్షణ మంత్రి అజీజ్ నాసిర్‌జాదె హెచ్చరించారు. ఇజ్రాయెల్‌తో పాటు అమెరికా కూడా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. అమెరికా మిలిటరీ బేసులపై నేరుగా దాడులు చేస్తామని పునరుద్ఘాటించారు. ఇరాన్ హెచ్చరికలతో అమెరికా విదేశాంగ శాఖ, బహ్రెయిన్, కువైట్ వంటి దేశాల్లో ఉన్న దౌత్య కార్యాలయాల్లో అత్యవసర చర్యల కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. మధ్యప్రాచ్యం, తూర్పు యూరోప్, ఉత్తర ఆఫ్రికాలోని యుఎస్ దౌత్య కార్యాలయాలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు పంపించాయి. అంతేకాక, బహ్రెయిన్, కువైట్ వంటి ప్రాంతాల నుంచి అవసరం లేని సిబ్బందిని స్వచ్ఛందంగా వెనక్కు పంపేందుకు అనుమతి ఇచ్చింది.అమెరికా మిలిటరీ బేసులు ప్రస్తుతం ఇరాక్, కువైట్, ఖతార్, బహ్రెయిన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి ప్రాంతాల్లో ఉన్నాయి. ఇటువంటి సున్నితమైన పరిస్థితుల్లో ఇజ్రాయెల్ నిర్ణయంతో పశ్చిమాసియా దేశాల్లో కమ్ముకున్న యుద్ధమేఘాలతో భయాందోళన నెలకొంది.

## అదో ప్రమాదకరమైన ప్రాంతం

అత్యవసరేతర దౌత్య సిబ్బందితో పాటు ఆయా దేశాల్లో మోహరించిన భద్రతాల బలగాలనూ వెనక్కి రప్పించేందుకు ఆదేశాలు జారీ చేశారాయాన. "అదో ప్రమాదకరమైన ప్రాంతం. అందుకే అక్కడి నుంచి బయటకు వచ్చేస్తున్నారు. ఇప్పటికే వచ్చేయాలంటూ ఆదేశాలు పంపించాం. ఏం జరుగుతుందో చూడాలి" అని మీడియా ప్రతినిధులతో ట్రంప్ అన్నారు. ఇరాన్‌తో పెరుగుతున్న ఉద్రిక్తత నేపథ్యంలోనే బలగాలను ట్రంప్ వెనక్కి రప్పిస్తున్నట్లు స్పష్టమవుతోంది. అదే సమయంలో 'ఉద్రిక్తతలను చల్లార్చేందుకు ఏదైనా ప్రయత్నాలు జరుగుతున్నాయా?' అని అడిగిన ప్రశ్నకు.. ఇరాన్ న్యూక్లియర్ ఆయుధాలు కలిగి ఉండటానికి అమెరికా ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోదు" అంటూ ట్రంప్ కామెంట్ చేశారు. రాయిటర్స్ కథనం ప్రకారం.. ఇరాక్ రాయబార కార్యాలయం నుంచి తమ సిబ్బందిలో కొంత మందిని అత్యవసరంగా వెనక్కి రావాలని అమెరికా ఆదేశించినట్లు తెలుస్తోంది. అలాగే బాగ్దాద్‌లో మోహరించిన బలగాలనూ ఉపసంహరించుకున్నట్లు తెలుస్తోంది. భద్రతాపరమైన కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నప్పటికీ.. పెరిగిన ఆయిల్ ధరలు(4 శాతం పెరుగుదల) కారణమై ఉండొచ్చన్న విశ్లేషణలు తెరపైకి వచ్చాయి. మరోవైపు.. బహ్రెయిన్, కువైట్ నుంచి బలగాలను స్వచ్ఛందంగానే వెనక్కి రప్పిస్తున్నట్లు అమెరికా భద్రతా విభాగం (%హ్ఫ్వ ణవజ్ఘుతీఎవత్%) ప్రకటించింది. అయితే ప్రాంతీయ ఉద్రిక్తతల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. చమురు ఉత్పత్తి దేశాలైన ఇరాక్, కువైట్, ఖతార్, బహ్రెయిన్, యూఏఈలలో అమెరికా బలగాలు ఇంతకాలం మోహరించి ఉన్నాయి.

## భారత పౌరుడు గర్వించేలా బీజేపీ ప్రభుత్వ పనితీరు

నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసిందన్నారు. ఆర్థిక వ్యవస్థ పూర్తిక పడిపోయిన తరుణంలో బిజెపి ప్రభుత్వం వచ్చాక ఆర్థిక వ్యవస్థ 4వ స్థానానికి తీసుకువచ్చిన ఘనత బీజేపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచ దేశాలతో మంచి స్నేహపూరిత వాతావరం తీసుకువచ్చారని చెప్పారు. పాకిస్తాన్ టెర్రరిస్టులు భారత మహిళల బొట్టు తుడిచేలా భార్యలముందే భర్తలను చంపిన ఘటనకు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ పేరిట ప్రతీకారం తీర్చుకుందన్నారు. అనేక సంక్షేమ పథకాల తీసుకువచ్చి దేశాన్ని అభివృద్ధి బాటలో బీజేపీ ప్రభుత్వం నిలబెట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కూడా కేంద్రం నుండి ఎన్నో నిధుల ఇవ్వడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేంద్రం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సహకరించడం లేదని చెప్పడం దారుణం అన్నారు.బీజేపీ ప్రభుత్వం అభివృద్ధిలో ముందుంది గాని చేసిన అభివృద్ధిని ప్రచారం చేయడంలో వెనుకబడి ఉందని మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే విజయ రామారావు అన్నారు. శామీర్ పేట్ లోని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ నివాసంలో బిజెపి 11 సంవత్సరాల సుపరిపాలనపై నిర్వహించిన మీడియా సమావేశంలో విజయరామారావు మాట్లాడారు. కుంభకోణాల్లో, దోపిడీలో, మొదల్లో అప్పటి కాంగ్రెస్ కేంద్ర మంత్రులు ఇప్పటికీ జైలు జీవితం గడుపుతున్నారని అన్నారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా బిజెపి ప్రభుత్వం దేశంలో పాలన సాగిస్తుందన్నారు. మోడీ రాకముందు దేశంలో నిరుద్యోగ సమస్య, ఆర్థిక సమస్య బాగా ఉండేదన్నారు. ప్రధాని దేశ అభివృద్ధిలో మహిళలకు మహిళా రిజర్వేషన్, మహిళా బిల్లుతో వారిని భాగస్వాములుగా చేర్చారన్నారు. దేశంలోని మారుమూల గ్రామాలకు కూడా మరుగుదొడ్లను కట్టించిన మోడీకే దక్కుతుందన్నారు.

## ఆ పార్టీ కార్యకర్తలు సీఎంను నమ్మొద్దు

బీజేపీలోకి పోతారని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు.ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. మంత్రుల శాఖల కేటాయింపు కోసం, కాంగ్రెస్ పార్టీ అధినేతల అపాయింట్ దొరక్క రెండు రోజులుగా ఢిల్లీలో పడిగాపులు కాసి ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారని అన్నారు. గల్లీలో గలీజ్ దందాలు చేస్తూ.. ఢిల్లీలో గులాం గురిచేస్తున్నట్లు ఆయన తీరు ఉందని పేర్కొన్నారు. కేసీఆర్, కిషన్‌రెడ్డి ఒక్కటే అని రేవంత్‌రెడ్డి అన్న మాట అబద్ధం, అవాస్తవమని.. రేవంత్‌రెడ్డి బీజేపీ ఒక్కటి అన్నది వాస్తవమని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో బలహీన అభ్యర్థులను పెట్టి బీజేపీ ఎంపీలు గెలవడానికి రేవంత్‌రెడ్డి సహాయ పడ్డారని తెలిపారు. ఇదే విషయాన్ని స్వయంగా బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారని చెప్పారు.

## చేనేత కళా నైపుణ్యం అద్భుతం

టూరిజం పార్కును సందర్శించి మగ్గాలపై చేనేత ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ పోచంపల్లి ఇక్కత్ చీరలు ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచాయని, ఇటీవల ప్రపంచ సుందరీ మణుల సందర్శనతో 30% అమ్మకాలు పెరగడం గర్వకారణమన్నారు. గతంలో పుస్తకాల ద్వారా మాత్రమే తెలుసుకున్న పోచంపల్లి చేనేతను ప్రత్యక్షంగా చూసిన అనుభవం ఎంతో విలక్షణంగా ఉందన్నారు.చేనేత కార్మికులకు మార్కెటింగ్, డిజైన్, డయింగ్ అంశాల్లో శిక్షణ అవసరమని పేర్కొంటూ, ఎన్ఐటీ, ఐఐటీ వంటి సంస్థల సహకారం తీసుకోవాలని సూచించారు. నకిలీ ఇక్కత్ సమస్యను అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా నేతన్న రుణాల కింద ఉపేందర్, భాగ్యలక్ష్మి, యాదగిరికి చెక్కుల పంపిణీ జరిగింది. యాదాద్రి-భువనగిరి జిల్లా నేత కార్మికులకు రూ.2.15 కోట్లు అందించారు.చేనేత శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ థ్రిఫ్ట్ స్కీమ్, బీమా, రుణ మాఫీ, నేతన్న భరోసా వంటి పథకాలతో ప్రభుత్వం చేనేత వర్గానికి స్థిరత కల్పించిందన్నారు. పీతాంబరి, సిద్దిపేట గొల్లభామ, ఆర్మూర్ చీరలు కూడా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాయని తెలిపారు.

## 'చంద్రబాబు ఒక నియంతలా వ్యవహరిస్తున్నారు'

తాడేపల్లి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక నియంతలా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి, హామీలను అమలు చేయాలనే గొంతులను మాత్రం ఏడాదిది నొక్కేస్తున్నారని మండిపడ్డారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయం నుంచి మాట్లాడిన తాటిపర్తి చంద్రశేఖర్.. కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారనే విషయాన్ని గుర్తుచేశారు. 'తల్లికి వందనం పథకాన్ని సంపూర్ణంగా అమలు చేస్తున్నామని అబద్ధం చెబుతున్నారు.రికార్డ్స్ ప్రకారం దాదాపు 87 లక్షల మందికి తల్లికి వందనం అమలు చేయాలి. పదమూడు వేల కోట్ల రూపాయిలు తల్లికి వందనం పథకానికి కావాలి. కానీ తల్లులను చంద్రబాబు మోసం చేశారు. తల్లికి వందనం కాదు తల్లికి వంచనగా మార్చారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం మోసం అని తెలియదా?, దీనిపై ప్రజలు ప్రశ్నించకూడదా?, దమ్ము దైర్యం ఉంటే ఈ ఏడాది కాలంలో మీరు అమలు చేసిన పథకాలను ముద్రించి ప్రజల ముందు ఉంచగలరా చంద్రబాబూ?, ప్రజా స్వామ్య విలువలు పాటించకపోతే ఇక ఈ ప్రభుత్వం ఎందుకు?, ఒక పథకాన్ని అమలు చేయడంలో ఇంత వంచనా?, ఇవ్వాల్సిన సొమ్ములో రెండు వేలు కట్ చేసి, తల్లికి వందనం సంపూర్ణం అని ఎలా చెబుతారు?, %ూ%4 అనేది ప్రణాళిక లేని కార్యక్రమం. దళితులు అంటే చంద్రబాబుకు చిన్నచూపు. దళితుల కుటుంబాలను జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శిస్తే మీకు కడుపు మంట ఎందుకు?, రాష్ట్రాన్ని రాజకీయ ఖైదీలకు నిలయంగా మార్చారు.శవాల దిబ్బగా రాష్ట్రాన్ని మార్చాలి అనుకుంటున్నారా?, ప్రభుత్వంపై ఏడాదిలోనే ఇంతగా రైతులు తిరగ బడినట్లు చరిత్రలో ఎక్కడా లేదు.ప్రభుత్వం పై రైతులు తిరగబడితే రౌడి లా కనపడుతున్నారా?, రైతులను రౌడీలంటూ అగౌరవపరుస్తారా?, ఇదేనా మీ సంస్కారం?' అని విమర్శించారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికరం

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో చోటు చేసుకున్న ఘోర విమాన ప్రమాద ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన అత్యంత విషాదకరమని, ఊహించలేనిదని ఆయన గురువారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.వివరాల్లోకి వెళితే, అహ్మదాబాద్ నుంచి 242 మందితో లండన్‌కు బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలిపోయిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విమానం సమీపంలోని వైద్య కళాశాల వసతిగృహ భవనాలపై కూలిపోవడం పెను విషాదానికి దారితీసిందని ఆయన తెలిపారు. ఇటువంటి దురదృష్టకర సంఘటన జరగడం తనను తీవ్రంగా కలచివేసిందని పవన్ కల్యాణ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం తీవ్ర

## సామాజిక న్యాయంతో కేబినెట్ కూర్పు

పీసీసీ అధ్యక్షుడు లేకుండా శాఖల కేటాయింపుపై ఎలా చర్చిస్తాం? తెలంగాణ చేసింది కేవలం కులగణన సర్వే మాత్రమే కాదు. సామాజిక, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, ఉపాధి, విద్య అంశాల సర్వే. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి వ్యక్తిగత డేటా పూర్తిగా మా వద్ద ఉంది. 97 శాతం మంది సర్వేలో పాల్గొన్నారు. సర్వే చేయడంతో ఆగిపోకుండా ఆ మేరకు సామాజిక న్యాయంతో రాష్ట్ర కేబినెట్ కూర్పు చేశాం. చరిత్రలోనే తొలిసారి సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ జనాభాలో 15 శాతం ఉన్న ఎస్సీలకు 27 శాతం పదవులిచ్చాం. 4 మంత్రి పదవులతో పాటు స్పీకర్ పదవి ఎస్సీలకిచ్చాం. ఎస్టీలకు ఒక మంత్రి పదవి, డిప్యూటీ స్పీకర్ అవకాశం ఇచ్చాం. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో 8 మంది రెడ్లు, 4 వెలమలకు మంత్రులుగా అవకాశమిచ్చి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కేవలం మూడు మంత్రి పదవులే ఇచ్చారు..' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. పార్టీ అధిష్టానంతో భేటీ నిమిత్తం మూడ్రోజుల కిందట ఢిల్లీ వచ్చిన సీఎం.. బుధవారం తన అధికారిక నివాసంలో మీడియాతో చిట్‌చాట్ చేశారు. ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే..

స్థానిక సంస్థల్లోనూ 42 శాతం రిజర్వేషన్లు

సామాజిక న్యాయానికి పెద్దపీట వేసే పార్టీగా స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ 42 శాతం రిజర్వేషన్లను పార్టీ పరంగా అమలు చేస్తాం. ఈ మేరకు ఇతర పార్టీలను కూడా కోరతాం. కేంద్రం ఆమోదిస్తే అధికారికంగానూ అమలు చేస్తాం.కులగణన ఆధారంగా నిమ్న వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించే విషయమై జస్టిస్ సుదర్శన్‌రెడ్డి కమిటీని నియమించాం. ఆ కమిటీ సిఫారసుల మేరకు ముందుకు వెళతాం. స్థానిక సంస్థల ఎన్నికలు కోర్టులో కేసులు తేలిన వెంటనే నిర్వహిస్తాం.

ప్రక్షాళన ప్రచారంలో నిజం లేదు

పాత మంత్రుల్లో ఎవరైనా తమకు పనిభారం ఎక్కువగా ఉందని చెబితే, వారి శాఖల మార్పుపై నిర్ణయం తీసుకుంటాం. రాష్ట్ర మంత్రివర్గంలోకి కొత్తగా చేరిన వారికి తన వద్ద ఉన్న శాఖలను పంచుతా. శాఖల ప్రక్షాళనపై జరుగుతున్న ప్రచారంలో నిజం లేదు. నా వద్ద 12 శాఖలు ఉన్నాయి. వీటినే కొత్త మంత్రులకు పంచాలని భావిస్తున్నా. మిగతా వారివద్ద ఏయే శాఖలున్నాయి, ఎక్కువ శాఖలున్న మంత్రులు ఎవరిపైనైనా పని భారం ఉందా? అన్న దానిపై చర్చిస్తాం. ఎవరైనా పనిభారం ఉందంటే శాఖలను మారుస్తాం. హైదరాబాద్‌లో అందరితో మాట్లాడి నిర్ణయం చేస్తాం.

'కాళేశ్వరం'పై రెండ్రోజుల్లో ప్రజల ముందుకు..

కాళేశ్వరం అక్రమార్కులపై కచ్చితంగా చర్యలుంటాయి. రెండ్రోజుల్లో హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టి కాళేశ్వరంపై నా అభిప్రాయాన్ని, గతంలో జరిగిన తప్పిదాలను ప్రజల ముందు ఉంచుతా. కాళేశ్వరం ప్రాజెక్టును అప్పటి ప్రభుత్వం ఏటీఎంలా మార్చుకుందని ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలు ఆరోపణలు చేస్తే, ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ మాత్రం కాళేశ్వరంలో అంతా బాగానే ఉందని చెప్పడం ఏంటి? రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డే వంద శాతం అడ్డంకి. తెలంగాణ సమస్యలపై ఆయన కేంద్ర కేబినెట్‌లో ఒక్కసారైనా మాట్లాడారా? రాష్ట్రానికి ఒక్క ప్రాజెక్టు కూడా తీసుకురాలేదు. నిర్మలా సీతారామన్ చెన్నైకి, ప్రహ్లాద్ జోషి కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారు. అలాంటిది తెలంగాణ మెట్రోకు కిషన్‌రెడ్డి ఎందుకు అడ్డుపడుతున్నారు? కేటీఆర్ వ్యతిరేకిస్తున్నారు కాబట్టే కిషన్‌రెడ్డి కూడా వ్యతిరేకిస్తున్నారు. తెలంగాణకు సంబంధించిన పెండింగ్ అంశాలపై రివ్యూ జరుపుతానంటే హైదరాబాద్ సచివాలయంలో లేదంటే.. ఢిల్లీలో.. ఎక్కడైనా అధికారులతో కలిసి సమీక్షకు నేను రెడీ.

కేసీఆర్ ఫ్యామిలీ రాష్ట్రానికి శత్రువులు

కేసీఆర్ కుటుంబం రాష్ట్రానికి దుష్మన్లు (శతువులు). వారిని, బీఆర్ఎస్ నేతలను నేను ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునేది లేదు. కేసీఆర్ ఫ్యామిలీ కొరివి దెయ్యాల ఫ్యామిలీ అని గతంలోనే చెప్పా. కేటీఆర్, హరీశ్‌రావు, కవిత అసెంబ్లీ రౌడీ సినిమాలో 'బాషా'బ్యాచ్ లాంటివాళ్ళు. వాళ్ల కుటుంబ పంచాయితీ ఆ సినిమా మాదిరిగానే ఉంది. మీడియా దృష్టిని తమ వైపు తిప్పుకునేందుకు డ్రామాలు ఆడుతున్నారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని కవిత చెప్పింది. ఇప్పటివరకూ దానిపై కేసీఆర్ మాట్లాడలేదు.

అసమానతలున్నంత కాలం నక్సలిజం అంతం కాదు

నక్సలిజం సామాజిక సమస్య. దేశంలో సామాజిక అసమానతలున్నంత కాలం నక్సలిజం అంతం కాదు. ఎవరూ అంతం చేయలేరు. సామాజిక అసమానతలను తొలగించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో చర్యలను చేపట్టింది. ప్రధానిగా ఇందిరాగాంధీ భూ సంస్కరణలు తీసుకువచ్చారు. 'దున్నేవాడిదే భూమి'అనే నినాదం ఆదర్శంగా తెలంగాణలో నిరుపేదలకు లక్షల ఎకరాలు పంచారు. ఇళ్లు కట్టించారు. వీటివల్ల నక్సలిజం తగ్గింది. కులగణన సర్వే అమలుతోనూ నక్సలిజం తగ్గుతుంది.

రీజనల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర, దక్షిణ మార్గాలు ఒకేసారి నిర్మించే అవకాశాలపై రాష్ట్ర సర్కారు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. గురువారం ఆర్ఆర్ఆర్ ఉత్తర/ దక్షిణ మార్గాలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షించారు. దక్షిణ భాగంలో అలైన్‌మెంట్ ప్రాథమికంగా ఖరారైందని ఆయనకు అధికారులు తెలిపారు. దీనిపై సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను సిద్ధం చేసి కేంద్రానికి నివేదించాలని అధికారులను సీఎం ఆదేశించినట్లు సమాచారం. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంతోపాటు దక్షిణ భాగం నిర్మించాలని కోరుతూ పలుమార్లు ప్రధాని మోదీ, కేంద్ర రవాణశాఖ మంత్రి నితిన్ గడ్కరీలకు సీఎం రేవంత్‌రెడ్డి వినతి పత్రాలు సమర్పించారు. ఒకవేళ ఉత్తర భాగంతోపాటు దక్షిణ భాగం ఆర్ఆర్ఆర్ నిర్మాణంపై కేంద్రం ఆలస్యం చేస్తే రాష్ట్ర ప్రభుత్వం అనుసరించాల్సిన అంశాలపై కీలకంగా సీఎం సమీక్షించారు. దక్షిణ భాగ నిర్మాణానికి ఎప్పుడు ఆమోదం తెలుపుతారన్న విషయమై కేంద్రం నుంచి స్పష్టత తీసుకోనున్నారు. ఈ విషయంలో జాప్యం చేస్తే.. హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ), హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జీసీఎల్) పరిధిలో నిర్మాణానికి గల అవకాశాలను పరిశీలించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. అలా నిర్మాణం చేపడితే తీసుకోవాల్సిన చర్యలు, ఆర్థికాంశాలపై అధికారులకు సీఎం రేవంత్ పలు కీలక సూచనలు చేసినట్లు వినికిడి.వాస్తవంగా ఉత్తర భాగం కంటే దక్షిణ భాగం ఆర్ఆర్ఆర్ నిర్మాణంతో వేగంగా అభివృద్ధి జరుగుతుందనే చర్చ తొలి నుంచీ ఉంది. కానీ గత రాష్ట్ర ప్రభుత్వ హయాంలో ఆర్ఆర్ఆర్ మంజూరైంది. దీంతో కేంద్రంతో చర్చించిన గత ప్రభుత్వం తొలుత ఉత్తరభాగం నిర్మాణానికి ఆమోదం లభించేలా చర్యలు తీసుకోవడంతో దక్షిణ భాగం మార్గానికి ఆమోదం ఆలస్యమవుతూ వచ్చింది. రాష్ట్రంలో 2023లో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ఆర్ఆర్‌పై ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు ఉత్తర భాగంలో ఆటంకాలన్నీ పరిష్కరించింది. కేంద్ర క్యాబినెట్ ఆమోదం లభించగానే ఉత్తరభాగం నిర్మాణం నిర్మాణానికి మార్గం సుగమమవుతుంది. రెండు భాగాలు ఒకేసారి నిర్మిస్తే నిర్మాణ వ్యయంతోపాటు దక్షిణ భాగ భూముల సేకరణకు పరిహారం ధరలు తక్కువగా ఉండే అవకాశం ఉందని ఇప్పటికే రాష్ట్ర ప్రభు త్వం వివరించినా కేంద్రం సమాధానమూ చెప్పలేదు.. నిర్ణయమూ తీసుకోలేదు. కేంద్ర నిర్ణయానికనుగుణంగా ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం నిర్మాణానికి పూర్తిస్థాయిలో నిర్ణయానికి రావాలని సమీక్షలో ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. అయినా, దక్షిణ భాగం విషయమై మరోమారు కేంద్ర మంత్రులను కలిసి వివరించాలనుకుంటున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి ఆర్ఆర్ఆర్ వరకూ నిర్మించే రేడియల్ రోడ్లు, హైబ్రీడ్ యాన్యునిటీ మోడల్‌లో అభివృద్ధి చేసే రోడ్లపైనా సమీక్షించారు.'కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను ఎత్తేస్తారు' అని వ్యాఖ్యానించడంతోపాటు కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా మార్ఫింగ్ వీడియో వైరల్ చేసిన అంశంలో నిందితుడిగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. నాంపల్లి మేజిస్ట్రేటు కోర్టులో ఉన్న ఈ కేసుపై ఈ నెల 23 వరకు ఎలాంటి విచారణ జరగకుండా స్టే విధించింది. బీజేపీ, అమిత్ షాపై తప్పుడు ప్రచారం చేసిన రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని బీజే పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వ ర్లు దిగువ కోర్టులో ప్రయివేటు కంప్లెంట్ దాఖలు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ రేవంత్‌రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గురువారం జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈనెల 23 వరకు దిగువ కోర్టులో విచారణలో ఉన్న అన్ని రకాల ప్రొసీడింగ్స్‌పై స్టే విధిస్తున్నట్లు ప్రకటించింది.

## బాధ్యత లేకుండా వేలమందిని వెంటేసుకుని వెళ్లి

మాత్రమే చూశారు. ఇకపై ఉపేక్షించేది లేదు" అంటూ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. "సమస్యలను అధిగమించడానికి మేము ప్రయత్నిస్తుంటే, రాక్షసుల మాదిరిగా రాష్ట్రాన్ని అతలాకుతలం చేయాలని, శాంతిభద్రతల సమస్యలు సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలని రకరకాల విన్యాసాలు చేస్తున్నారు" అని చంద్రబాబు అన్నారు. నేరాలు, ఘోరాలు చేసే వారికి కొందరు అండగా నిలుస్తున్నారని, అలాంటి వారికి ప్రజలు ఎందుకు మద్దతివ్వాలని ఆయన ప్రశ్నించారు.అమరావతిపై వైసీపీ నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, "దేవతల రాజధాని అమరావతిని వేశ్యల నగరమా? ఎంత అహంకారం ఉంటే ఇలాంటి మాటలు మాట్లాడతారు?" అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే పొదిలిలో గొడవలు సృష్టించారని, అక్కడ మహిళలపై రాళ్లదాడి చేశారని ఆరోపించారు. తెనాలిలో గంజాయి బ్యాచ్‌ను పరామర్శించడంపైనా ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "బాధ్యత లేకుండా వేల మందిని వెంటేసుకుని పొదిలి వెళ్లి హంగామా చేశారు. గూండాలను తీసుకెళ్లి మహిళలపై దాడి చేసి రౌడీయిజం చేస్తారా? ప్రజలు మిమ్మల్ని 11 సీట్లకే పరిమితం చేసినా మీకు ఇంకా బుద్ధి రాలేదా?" అని జగన్ ను నిలదీశారు.పొగాకు రైతులకు తమ ప్రభుత్వం క్వింటాకు రూ.12 వేల ధర కల్పిస్తోందని చంద్రబాబు తెలిపారు. అయితే, బాధ్యత లేకుండా వేలాది మందిని వెంటేసుకుని పొదిలి వెళ్లి హంగామా చేశారని విమర్శించారు."శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకోను. ప్రజల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. రౌడీయిజం చేసి పెత్తనం చెలాయించాలనుకుంటే అలాంటి ఆటలు సాగనివ్వను" అని చంద్రబాబు స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి అనుగుణంగా సుపరిపాలనలో తొలి అడుగు వేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నేటి నుంచి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా అందరికీ 'తల్లికి వందనం' పథకం ఇస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి గురువారంతో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ హామీని నెరవేరుస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ, సూపర్ సిక్స్ హామీల్లో ఇది ఒక కీలకమైన పథకమని పేర్కొన్నారు.'తల్లికి వందనం' పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 67.27 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని, ఇందుకోసం మొత్తం రూ.10,091 కోట్లు ఖర్చు చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ నిధుల్లో రూ.1,346 కోట్లను పాఠశాలల అభివృద్ధికి వినియోగించనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలోని అమ్మఒడి పథకంతో పోల్చినప్పుడు, తమ ప్రభుత్వం అందిస్తున్న 'తల్లికి వందనం' పథకం ద్వారా ఎక్కువ మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. "గత ప్రభుత్వం కేవలం 42,61,965 మంది విద్యార్థులకే అమ్మఒడి పథకం అందించింది. మా ప్రభుత్వం 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకాన్ని వర్తింపజేస్తోంది. అంటే, గత ప్రభుత్వం కంటే 24,65,199 మంది విద్యార్థులకు అదనంగా సాయం అందిస్తున్నాం. వారు రూ.5,540 కోట్లు ఇస్తే, మేం రూ.8,745 కోట్లను నేరుగా తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వారికంటే రూ.3,205 కోట్లు అదనంగా కేటాయిస్తున్నాం" అని ముఖ్యమంత్రి వివరించారు.ఒకటో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులను కూడా ఈ పథకం కింద పరిగణనలోకి తీసుకున్నామని, పాఠశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే వారికి కూడా నిధులు జమచేస్తామని హామీ ఇచ్చారు. తల్లి లేని పిల్లలకు తండ్రి లేదా సంరక్షకుల ఖాతాల్లో, అనాథ పిల్లల విషయంలో జిల్లా కలెక్టర్ నిర్దేశించిన వారికి నగదు జమ చేస్తామని తెలిపారు.

## కూటమి ఏడాది పాలనపై వైఎస్సార్‌సీపీ బుక్ రిలీజ్

జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం పేరుతో పుస్తకాన్ని పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు అంబటి రాంబాబు, విడదల రజని, మల్లాది విష్ణు, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, వరుదు కళ్యాణి, జూపూడి ప్రభాకరరావు, ఎమ్మెల్యే చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కూటమి ఏడాది పాలనంతా విధ్వంసమే. కూటమి ప్రభుత్వం ఒక్క హామీని కూడా అమలు చేయలేదు. రెడ్‌బుక్ రాజ్యాంగాన్నే అమలు చేశారు. దీనికి వాస్తవాలు, ఆధారాలతో వైఎస్సార్‌సీపీ పుస్తకాన్ని తెచ్చాం. ఐదు కోట్ల మంది ప్రజలకు చంద్రబాబు ఎలా వెన్నుపోటు పొడిచారో వివరించాం. ఆధారాలతో సహా అన్నీ ఈ పుస్తకంలో ఉన్నాయి.జగన్ పాలన రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్తులాంటిది. కానీ, ఈ ఏడాది చంద్రబాబు పాలన అంతా చీకటిమయమే. చంద్రబాబు దుష్టపాలన మొత్తం బుక్ వేస్తే కనీసం 5వేల పేజీలు అవుతుంది. చంద్రబాబు దుష్ట పాలనకు ముకుతాడు వేయాలి. ఇంకా నాలుగేళ్లు ఉంది కదా అని ఆలోచించ కూడదు. ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయటం లేదని గట్టిగా ప్రశ్నించాలి. ఈ పుస్తకాన్ని అందరూ చదవాలి' అని కోరారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో గోదావరి కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో వీలైనంతవరకు ప్రాణ, ఆస్తి, ఆర్థిక నష్టం జరగకుండా ఇప్పటి నుండే పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.గోదావరి, కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లతో సచివాలయంలోని తన చాంబర్‌లో మంత్రి పొంగులేటి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వల్ల నష్టం జరిగిన తర్వాత స్పందించేదానికంటే నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ తరహాలోనే రాష్ట్రస్థాయిలో వరద ప్రభావిత ప్రాంతాలలో చేపట్టవలసిన చర్యలు, విపత్తుల నిర్వహణ విభాగం బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై హైడ్రా కమిషనర్, అగ్నిమాపక డీజీ, విపత్తుల నిర్వహణ కమిషనర్, కమాండ్ కంట్రోల్ సెంటర్ డైరెక్టర్, నీటిపారుదల, ఆర్అండ్‌బీ, ఆరోగ్య శాఖల కమిషనర్లతో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ కమిటీ వారం రోజుల్లో నివేదిక ఇస్తుందని.. ఆ నివేదిక ప్రకారం చర్యలు చేపడతామని తెలిపారు.ఈ ఏడాది వర్షాకాల సీజన్ అనుకున్నదానికంటే 15 రోజుల ముందుగానే వచ్చిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, అన్ని విభాగాలతో సమన్వయం చేసుకొని ప్రకృతి వైపరీత్యాల ప్రభావం వీలైనంత వరకు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని పొంగులేటి సూచించారు. గోదావరి, కృష్ణా నదీ పరివాహక ప్రదేశాలలో జూలై, ఆగష్టు, సెప్టెంబర్ నెలల్లో హఠాత్తుగా వచ్చే వర్షాలతో ఊహించని వరదలు వస్తున్నాయని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుంచే పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. నిర్వాసితులను గుర్తించి వారిని అక్కడి నుంచి శాశ్వతంగా తరలించి వారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గతేడాది పరివాహక ప్రాంతాల్లో తక్కువ సమయంలో ఎక్కువ వర్షం పడడం వల్ల నష్టం ఎక్కువగా జరిగిందని.. ఈసారి కూడా అటువంటి పరిస్థితి ఎదురైతే నష్టాన్ని తగ్గించే విధంగా ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.రెవెన్యూ విపత్తుల నిర్వహణ శాఖ మూస పద్ధతికి స్వస్తి చెప్పి మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అన్ని శాఖలతో సమన్వయంతో పనిచేయాలని పొంగులేటి ఆదేశించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌కు, నిర్వహణ, ముందస్తు హెచ్చరికల కోసం అవసరమైన యూజర్ ఐడీలను ఇవ్వాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఆయా జిల్లాల్లో పరిస్థితులను బట్టి వరదల కార్యాచరణ ప్రణాళికలను ఈనెల 30వ తేదీలోగా తయారు చేసుకోవాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆపద మిత్ర వాలంటీర్స్, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ సహాయంతో సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

## కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి

దిగ్విజయంగా సాగిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.క్యాంపు కార్యాలయంలో కూటమి పాలన ప్రారంభమై విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు నిర్వహించారు. ఎన్డీయే కూటమి నాయకులు వాసంశెట్టి సత్యం, పోలిశెట్టి చంద్రశేఖర్, మహిళా నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో కేకు కట్ చేశారు. అనంతరం మిఠాయిలు పంచి, శుభాకాంక్షలు తెలుపుకుంటూ వేడుక చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం ఆనందంగా ఉందన్నారు. రామచంద్రపురం నియోజకవర్గం పట్ల ప్రత్యేకమైన ప్రణాళిక కలిగి రూ.120 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేశామన్నారు. గత వైసీపీ పాలకులు చేసిన తప్పులు సరిచేసి, ప్రజా సంక్షేమాన్ని, నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారిస్తూ, ప్రజల అభిప్రాయలకు విలువిస్తూ వారి ఆలోచనలు, ఆకాంక్షలను నిజం చేస్తూ కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగించడం జరుగుతుందని తెలిపారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అవినీతి అక్రమాలు, నేరాలకు నిలయంగా మారిన రాష్ట్రాన్ని రక్షించుకోవాలన్న లక్ష్యంతో కూటమి పాలన సాగిస్తుందన్నారు. రాబోయే కాలంలో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రామచంద్రపురం నియోజకవర్గాన్ని సువర్ణ రామచంద్రపురంగా అభివృద్ధి పరిచి ప్రజా పరిపాలన కొనసాగిస్తామన్నారు. కూటమి ఏడాది పాలన సందర్భంగా తల్లికి వందనం పథకం అమలు చేయడం గర్వకారణం అన్నారు.ఏడాది కాలంలో నియోజవర్గం తో పాటు, కార్మిక శాఖను, కార్మికుల సంక్షేమాన్ని మరింత పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో నిరుద్యోగ యువత కోసం సుమారు 24 జాబ్ మేళాలు నిర్వహించి ప్రఖ్యాత కంపెనీలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అండగా, అందుబాటులో ఉంటామని మంత్రి వాసంశెట్టి సుభాష్ హామీ ఇచ్చారు.

ఈ ఘటనలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ అహ్మదాబాద్ చేరుకున్నారు. ఘటనాస్థలానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు.అక్కడి నుంచి నేరుగా అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రమాదంలో గాయపడిన వారిని ప్రధాని పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. ఆయన వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి తదితరులు ఉన్నారు.మరోవైపు ఎయిరిండియా ఎండీ, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్ కూడా ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లారు. ఘటన జరిగిన తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. బ్రిటిష్ హైకమిషన్ అధికారులు కూడా నేడు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. జాగీలాల సాయంతో మృతదేహాల కోసం శిథిలాల కింద గాలిస్తున్నారు.ఈ ప్రమాద సమయంలో విమానంలో మొత్తంప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు.

అఖండ భూమి

ఆదివారం 15-06-2025

# నేడే తండ్రుల దినోత్సవం,..

# తండ్రులు మార్గదర్శి,స్నేహితులు గా ఉండాలి



కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య..



**కామారెడ్డి జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** నేడే తండ్రుల దినోత్సవం భారతీయ సంస్కృతి లో మాతృదేవోభవ,పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అనే దాం ట్లో ఉంది. తల్లి సృష్టికారిణి అయితే ఒక మార్గదర్శిగా, బాధ్యతలు మోస్తూ తన సం తానం అభివృద్ధి కోసం తప న పడుతూ తను పస్తులు ఉండి కూడా పిల్లలఅభివృద్ధికినిరంత రం ఆలోచించి కోటి దేవుళ్ళకు మొక్కులు కట్టి శిశుప్రాయం నుంచి మురిపంగా పెంచే చా లా మంది తల్లి వద్ద ఉన్న చను వుతండ్రిదగ్గరఉండదు.ఎక్కడో తండ్రి వెనుకబడ్డాడు.జీవించి ఉన్నప్పుడే కాదు మరణం తర్వాతపెద్దలకుపితృతర్పణలు,పూజలు ,వారి సమాధులు వద్ద నైవేద్యం పెట్టడం,వారి స్మృత్యర్థం దాన ధర్మాలు చెయ్యడం పారిపాటి.మన దేశంలో కూడా ఉమ్మడి కుటుంబ వ్యవస్థ క్షిణించి పాశ్చత్య సంస్కృ తి,నాగరిక సమాజంలోని పోకడలు పెళ్లికాగానే తనను పెంచిన తండ్రిని గాలికి వది లి వేసే వారే ఎక్కువ,పెద్ద పెద్ద చదు వులు చదివిన వారు సైతం వృద్ధాశ్రమాలల్లోచేర్చుతున్నారు. ఆస్తులు మాత్రమె హక్కు గా తీసుకుంటున్నారు. తండ్రు ల దినోత్సవం ప్రతి సంత్సరం జూన్ మూడవ ఆదివారం నిర్వహిస్తున్నారు.ప్రపంచంలో 56 దేశాలు ఈ దినోత్సవాన్ని జరుపుతున్నాయి బాద్యతకు మారుపేరుగా నిలిచిన తండ్రు ల దినోత్సవం.సోనారా స్మార్ట్ డాడ్ అనే అమెరికా మహిళ తండ్రుల కు ప్రత్యేక దినోత్సవం ఉండాలని ప్రచారం మొదలు పెట్టింది.1910 లో ఆవిధంగా ఈ దినోత్సవం ప్రారంభించారు ఆ క్రమం లో 1972 నుంచి నిర్వ హించడం జరుగుతుంది. పిల్లలు ఇంట్లో కనబడపోతే గాబరా పడి పోతాడు తండ్రి. తండ్రులుకూడాపిల్లలతోస్నేహితులు గావారిఅభిప్రాయాలను గౌరవించాలి యదా రాజా తదా ప్రజా అన్నట్లు మన తండ్రి పట్ల మనం చూపిన ఆదరణతిరిగిఅదేపొందుతాం.తండ్రి ఒక మార్గదర్శి ఒక్కరోజు తండ్రినిగౌరవించుటకాదు.తండ్రి ఏమి ఇవ్వనున్న మనకు జన్మనిచ్చారు.

# కనెక్టివిటీ రోడ్ పనులను వెంటనే ప్రారంభించాలని బీజేపీ నిరసన

స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి కోసం అని పార్టీలు మారతారు కానీ అభివృద్ధి మాత్రం శూన్యం..

శంకుస్థాపన మాత్రం చేశారు.. పనులు గాలికి వదిలేశారు...

పనులు ప్రారభించి పూర్తి చేసే వరకు ఈ పోరాటం ఆగదు...









**రంగారెడ్డి జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ శనివారం నిరసన చేపట్టారు,చందానగర్ డివిజన్,శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్ బంధంకొమ్ము వరకు కలిపే కనెక్టివిటీ రోడ్ 2018లో శంకుస్థాపన చేసి దాదాపు 7 సంవత్సరాలు కావొస్తున్న పనులు ప్రారంభించక పోవడం వల్ల రోజు ప్రజలు నరకయాతన చూస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చుట్టుప్రక్కల కాలనీ వాసులు తెలియజేసిన నేపథ్యంలో రోడ్ పనులు తక్షణమే ప్రారంభించి వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేసింది, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చిరెడ్డి అధ్యక్షతన, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు, బీజేపీ నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్ వరకు రోడ్ 15/07/2018 లో4 కోట్లతో మంజూరు అయ్యి శంకుస్థాపన చేశారనీ గుర్తుచేస్తూ దాదాపు 7 సంవత్సరాలు కావొస్తున్న పనులు ప్రారంభించడం చేతగాని ఎమ్మెల్యేకు నిదర్శనమని ఆరోపించారు, గతంలో పంచాయతీ ఉన్న సమయంలోనే ముంబై - నాగపూర్ హైవే కొరకు 150 ఫీట్ రేడియల్ రోడ్ ప్రపోజల్ ఉన్న రహదారి అని తెలియజేశారు, అసలు బిహెచ్ఎల్ నుండి వయా శ్రీదేవి థియేటర్ , అమీన్ పూర్ బంధం కొమ్ము వరకు జీహెచ్ఎంసీ 45 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, ఇవికాక గత ప్రభుత్వంలో 17 కోట్లు,ఎస్ డి ఎఫ్ ద్వారా 7 కోట్ల నిధులు, ద్వారా మంజూరు అవ్వగా పటాన్ చెరువు ఎమ్మెల్యే మాత్రం అమీన్పూర్ మున్సిపాలిటీ లో పనులు చేయించుకుంటున్నారన్నారు, కానీ మన దగ్గర 2 కిలోమీటర్ల రోడ్ పనులు మాత్రం ప్రారంభం కాలేదని, ప్రతి రోజూ కొన్ని వేల సంఖ్యలో వాహనాలు, చుట్టూ ప్రక్కల దాదాపు 100 కాలనీల ప్రజలు తిరిగే ప్రాంతం కావడం వల్ల ప్రజలు ప్రతి రోజూ నరకం చూస్తున్నారని,ఇది ప్రభుత్వాల చేతకాని తనమా,ప్రజలు అధికారం ఇచ్చిన ఎమ్మెల్యే చేతగాని తనమా లేకా అధికారుల నిర్లక్ష్యమని ప్రశ్నించారు,ఎమ్మెల్యే అభివృద్ధి కోసం పార్టీలు మారతారని ,అప్పటి నుండి ఇప్పటి దాకా అభివృద్ధి కోసం అన్ని పార్టీలు మారారు కానీ అభివృద్ధి పనులు మాత్రం ముందుకు వెళ్లడం లేదని అన్నారు, తక్షణమే రోడ్ పనులు ప్రారంభించి పూర్తి త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని,లేని పక్షంలో రోడ్ పనులు ప్రారంభించే వరకు ప్రజల తరపున రాస్తారోకోలు , ధర్నాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు, మన ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,రఘునందన్ రావుతో మాట్లాడి వారితో కలసి పర్యటించి వీలైనంత త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు, దీనిపై చుట్టుప్రక్కల కాలనీ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్ నాయకులు, కంటేస్టేడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, మహిళా మోర్చ నాయకులు, వివిధ మోర్చల నాయకులు, కార్యకర్తలు, కాలనీ అధ్యక్షులు,ప్రజలు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవలు అభినందనీయం






జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా. సిహెచ్ వి ఆర్ ఆర్ వరప్రసాద్..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జూనియర్ మరియు యూత్ విభాగం ఆధ్వర్యంలో ఆర్కే డిగ్రీ మరియు పీజీ కళాశాలలో నిర్వహించిన ఉత్తమ రక్తదాతల పురస్కారాల అభినందన,సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తికి ఆర్కే ఎన్ సిసి విద్యార్థులు గౌరవ వందనంతో స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా జి ల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సిహెచ్ వి ఆర్ ఆర్ వరప్రసాద్,జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి లు మాట్లాడుతూ కామారెడ్డి రక్తదాతలు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని,17 సంవత్సరాల నుండి రక్తదాన కార్యక్రమాలు నిర్వహి స్తూ,తక్కువ సమయంలోనే తలసేమియా చిన్నారుల కోసం మూడు వేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం సామాన్యమైన విషయం కాదని ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్న డాక్టర్ బాలు ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని,రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడాలని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ సామాజిక సేవకులు సర్వ్ నీడి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు గౌతమ్ మాట్లాడుతూ రక్తదానం చేయాలంటే మంచి మనసు ఉండాలని,మానవత్వం ఉన్న వ్యక్తులు మాత్రమే రక్తదానానికి ముందుకు వస్తారని అలాంటి రక్తదాతలకు కామారెడ్డి జిల్లాలో కొదవలేదని అన్నారు.రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నందుకు కామారెడ్డి రక్తదాతల సమూహ సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు.సంవత్సర కాలంలో మూడు నుండి నాలుగు సార్లు రక్తదానం చేసిన 24 మందికి పురస్కారాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్కే విద్యాసంస్థల సీఈవో జైపాల్ రెడ్డి, కామారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద రమేష్,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్,ఉపాధ్యక్షులు వెంకటరమణ,డీన్ నవీన్, ప్రిన్సిపాల్ లు గోవర్ధన్ రెడ్డి,శంకర్, మోతే రాజిరెడ్డి,శివకృష్ణ,అంజల్ రెడ్డి అవార్డు గ్రహీతలు పాల్గొనడం జరిగింది.

# మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి.







**వేపాడ జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** పురుషులకు దీటుగా మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి అన్నారు.మండల కేంద్రమైన వేపాడ స్త్రీ-శక్తి భవనంలో మండల పార్టీ అధ్యక్షుడు గోంప వెంకటరావు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మహిళల ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభానికి ముఖ్య అతిథిగా శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి హాజరైనారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు స్వశక్తితో ఎదగాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ల ఆశయమని అలా ఎదిగిన నాడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని సదుద్దేశంతో మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని శిక్షణ అనంతరం వారికి కుట్టు మిషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు.కావున మహిళలు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. అలాగే శిక్షణ నేర్చుకున్న మహిళలు గ్రూపుగా ఏర్పడి కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి పిల్లలకు మహిళలకు మోడల్ డ్రెస్సులు కుట్టి హోల్ సేల్ షాపులకు దుస్తులను అందించడంతో ఆర్థికంగా బలోపేతమవచ్చన్నారు.అలాగే అలాంటి మహిళలకు బ్యాంకుల నుండి రుణాలు కూడా ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తుందని ఎమ్మెల్యే సూచించారు.ముందుగా ఎమ్మెల్యే చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి మహిళలచే కుట్టు మిషన్ శిక్షణలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శానాపతి అప్పారావు,మండల పార్టీ ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు సుంకరి అప్పారావు,ప్రధాన కార్యదర్శి జొన్నపల్లి సత్తిబాబు,బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గోకేడ మహేష్.టిడిపి నాయకులు మంచిన అప్పలసూరి, భోజంకి మహేష్, నిరుజోగి అమ్మ తల్లి నాయుడు, కొటాన అప్పలనాయుడు, గోకాడ నాగభూషణం, రంది మహేశ్వరరావు, శానాపతి గణేష్, ఎర్రా ప్రగడ సూర్యం,గుంటపల్లి దేముడు నాయుడు,గోగాడ జగన్నాథం నాయుడు,బూసర్ల కృష్ణకుమార్, ఎంపీడీవో సిహెచ్ సూర్యనారాయణ, ఏవో ఎన్. మహేష్ , ఏరియా కోఆర్డినేటర్ కృష్ణకుమారి,పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా పండ్ల పంపిణీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా దోమకొండ మండల రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పురోగులకు పండ్లను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ రక్తం దానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దోమకొండ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ని పరామర్శించిన దోమకొండ టిఆర్ఎస్ నాయకులు...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ గత నాలుగు రోజుల క్రితం అస్వస్థత గురై ఆస్పత్రిలో చికిత్స పొందిన ఆయనను దోమకొండ టిఆర్ఎస్ నాయకులు శనివారం పరామర్శించారు. వారి స్వగృహానికి వెళ్లి వారితో మాట్లాడి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. దోమకొండ మాజీ ఎంపీటీసీలు కడారి రమేష్, ఆసంశెట్టి పోచయ్య, బొమ్మెర శ్రీనివాస్, పాలకుర్తి శేఖర్, గంగాధర్, కనుగంటి నాగరాజు, అనుమల అశోక్, సాహెబ్ గారి విజయ్, కిషన్ రెడ్డిలు పాల్గొన్నారు.

# తల్లులు ఖాతాల్లోకి జమయిన తల్లికి వందనం

శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి.



**వేపాడ జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రాన్ని సంక్షేమంతో పాటు విద్యాభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం వినూత్న పథకాలను ప్రవేశ పెడుతోందని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి అన్నారు. శనివారం మండల కేంద్రానికి విచ్చేసిన ఆమె మాట్లాడుతూ నాడు ఎన్నికల్లో చెప్పిన విధంగా, సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా తల్లికి వందనం పథకానికి సంబంధించి ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం అమలుచేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కే దక్కుతుందన్నారు. అలాగే ఎవరికైనా సాంకేతిక లోపం వలన అర్హులై ఉండి తల్లికి వందనం పడని తల్లులు వారిసచివాలయంలో వెళ్లి ఆన్లైన్ చేయించుకోవాలని సూచించారు. అలాగే విద్యాశాఖలో పెను మార్పులు తీసుకువచ్చి పిల్లల విద్యాభివృద్ధి దిశగా అన్ని విధాల విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహాయ సహకారాలు అందిస్తున్నారన్నా రు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు, ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి లక్ష్మి,ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, మహిళ అధ్యక్షురాలు గుమ్మడి భారతి, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు, సుంకర అప్పారావు,బిజెపి మండల అధ్యక్షుడు జి. మహేష్,టిడిపి నాయకులు దుల్ల వెంకటరమణ, గుంటపల్లి దేముడు నాయుడు,కోన సత్యనారాయణ, డెక్క దేముడు నాయుడు,జగన్నాధంనాయుడు,నిరుజోగి అమ్మతల్లి నాయుడు,చల్ల వెంకటరావు, నిరుజోగి బంగారు నాయుడు, గోకేడ భూషన్, కోటాన అర్జునరావు,శానాపతి గణేష్,జగన్, సూర్యం,మళ్ళ రమణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు, ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కోరపల్లి సర్పంచ్ కుటుంబానికి పరామర్శించిన శాసన సభ్యులు విశ్వేశ్వర రాజు.





**జి.మాడుగుల, జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలం కోరపల్లి పంచాయతీ సూపర్ సర్పంచ్ మాసాడి పెదబాలన్న వాల్ల బాబాయ్ మాసాడి నడపయ్య పాడేరు ప్రభుత్వ హాస్పిటల్ ఆవరణంలో నిన్నా రాత్రి అనుమానాస్పదంగా మృతి చెందాడు .విషయం తెలుస్తున్న శాసన సభ్యులు గౌ"శ్రీ మత్స్యరాస విశ్వేశ్వర రాజు గారు పాడేరు ప్రాంతీయ హాస్పిటల్ లో వెళ్లి సూపర్ సర్పంచ్ బాలన్న కుటుంబానికి పరామర్శించి హాస్పిటల్ సిబ్బంది తో మాట్లాడి దగ్గర ఉండి అంబులెన్స్ ఏర్పాటుచేసి స్వగ్రామం అయిన పెదజాగిరి గ్రామంలో నడపయ్య పార్థివ దేహాన్ని తరలించారు, అధికారులతో మాట్లాడి ఈ అనుమానాస్పదం మృతిపై విచారణ చేపట్టాలని అన్నారు,

# ఆర్థికఇబ్బందుల్లో ఉన్నపూర్వపు విద్యార్థులకు ఆర్థిక సహాయం

మానవత్వం సాటుకున్న స్నేహితులు





**గొలుగొండ అనకాపల్లి జిల్లా జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** తమతో పాటు చదువుకొని ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న చిన్ననాటి స్నేహితులు కు ఆర్థిక సహాయం అందించి ఏ కష్టం వచ్చినా తామున్నామని పూర్వపు విద్యార్థులు మానవత్వాన్ని చాటుకొని పలువురికి ఆదర్శంగా నిలిచారు. గొలుగొండ మండలం కృష్ణ దేవి పేట ప్రభుత్వ జడ్పీ హైస్కూల్లో 1994 -95 సంవత్సరంలో టెన్త్ క్లాస్ చదువుకున్న విద్యార్థులు తమతో పాటు చదివిన పాత కృష్ణా దేవి పేట గ్రామానికి చెందిన కయ్యం శ్రీలక్ష్మి, కృష్ణ దేవి పేట గ్రామానికి చెందిన పైల అప్పలనాయుడు, అనపర్తి కి చెందిన జి.రవిబాబులు కు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మూర్తి( పోలీస్) అలివేణి మంగ, రాణి ,దేవుడమ్మ, మాట్లాడుతూ తమతో పాటు చదువుకున్న చిన్ననాటి స్నేహితులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకొని ఇటీవల నర్సీపట్నం వివేకనంద కళాశాలలో నిర్వహించిన పూర్వపు విద్యార్థుల సమ్మేళనంలో వారందరికీ ఆర్థిక సహాయం అందించాలని సంకల్పించడం జరిగిందన్నారు. దానిలో భాగంగానే పూర్వపు స్నేహితులందరూ కలసి సేకరించిన నగదును తమ స్నేహితులకు అందజేయడం జరిగిందన్నారు. దీంతో నగదును అందుకున్న ముగ్గురు స్నేహితులు తమతో పాటు చదువుకున్న వాళ్లంతా పాఠశాల నుండి విడిపోయి 30 సంవత్సరాలు అయినా మమ్మల్ని మర్చిపోకుండా తమ ఆర్థిక ఇబ్బందులను గుర్తించి తమకు ఆర్థిక సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

# అంతర్జాతీయ పితృ దినోత్సవశుభాకాంక్షలు

"పత్తిపాటి మంజుల"



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** జీవితంలో ఎన్ని ఆటుపోట్లుఎదురైనా ఎన్ని తుపానులు వచ్చిన రక్షణ కవచమైనిలిచి ప్రేమను పంచుతు...బత్రుకర్థం చెప్పిన భగవంతుడు నాన్న ..! గెలిచినప్పుడు పదిమందికి ఆనందంగా చెప్పుకునే వ్యక్తి, ఓడినప్పుడు భుజంపై తట్టి గెలుస్తావులే అని దగ్గరకి తీసుకుని హత్తుకునే వ్యక్తి నాన్న..! ఓ ఆప్యా యత, ఓ భరోసా, ఓ త్యాగం నాన్న..! తొలి గురువు, స్నేహితుడు, మార్గదర్శి నాన్న..! తానే బొమ్మయి ఆడించే వ్యక్తి నాన్న..! సరైన మార్గంలో పయనింప చేస్తూ గమ్యా న్ని పరిచయం చేసిన వ్యక్తి నాన్న..! నాన్న నాతో లేకపోయినా ఆయన జ్ఞాపకాలను మధురమైన స్మృతులుగా మలచుకున్న.... మీ ప్రేమ నా కలలకు ఇంధనంలా పనిచేస్తుంది నాన్న మీకు నేను ఎప్పటికీ కృతజ్ఞురాలిని. అంతర్జాతీయ పితృ దినోత్సవ శుభాకాంక్షలు

అఖండ భూమి

ఆదివారం 15-06-2025

## సున్నిపెంట యోగా ఆంధ్రాలో పాల్గొన్న తహసిల్దార్ ఆరోగ్యమే మహాభాగ్యం అని తెలిపిన తహసిల్దార్ శ్రీనివాసరావు

సున్నిపెంట యోగాంధ్ర లో పాల్గొన్న టిడిపి నాయకులు మరియు సచివాలయం సిబ్బంది,







**జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,సున్నిపెంట సచివాలయం నందు నిర్వహించిన యోగ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది సున్నిపెంట టిడిపి నాయకులు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొని యోగా కార్యక్రమంనిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా శ్రీశైల మండల తహసిల్దార్ శ్రీనివాస రావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జూన్ 21 యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించాలని దానికి ముందుగా ప్రతిరోజు ఉదయాన్నే యోగ క్లాసులు నిర్వహించడం జరుగుతుందని ఈ యోగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొనడం వలన మంచి ఆరోగ్యం పెంపొందించుకొనగల శక్తి ఉంటుందని ఈ యోగా గురించి ప్రతి ఒక్క సామాన్యుడికి కూడా మన సచివాలయాల నుండి తెలియజేసే బాధ్యత మన అందరి పైన ఉందని మండల తహసిల్దార్ శ్రీనివాసులు సచివాలయం సిబ్బందికి తెలియ పరచడం జరిగినది ఈ యోగ కార్యక్రమం ప్రతిష్టాత్మక నిర్వహణలో పాల్గొన్నవారు ముఖ్యంగా టిడిపి నాయకులు ఉమా మహేశ్వరరావు, శ్రీనివాసులు, శివారెడ్డి, సుభాని,అంగన్వాడి కార్య కర్తలు సచివాలయం ఉద్యోగులు తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,,,

## లారీఢీ కొని స్పాట్ లో 2 గేదెలు మృతి.

లక్ష 30 వేలు నష్టపరిహారం చెల్లింపు.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** ప్రమదశాత్తు హైవే రోడ్డు లో చోటుచేసుకున్న దుర్ఘటనలో రోడ్డు పై వెళుతున్న రెండు పాడి గేదెలను లారీ ఢీ కొనటంతో అక్కడక్కడే గేదెలు మృతి చెందాయి.ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్ హెచ్ 516హై వే రోడ్డు నిర్మాణంలో పనిచేస్తున్న ఒక వాటర్ ట్యాంకర్ కొయ్యూరు మండలం కాట్రగడ్డ సమీపంలో హై వే రోడ్డు పై రెండు పాడి గేదెలు వెళుతుండగా వాటిని వాటర్ ట్యాంకర్ ఢీ కొట్టంది. దీంతో ఆ గేదెలు అదే రోడ్డులో స్పాట్ లోనే మృతి చెందాయి. దీంతో ఇదే రోడ్డు లో వెళుతున్న పలువురు చూసిన ఈ సంఘటన పై హై వే రోడ్డు లో పనిచేస్తున్న వాహనదారులకు తెలపగా తమకెమి తెలియదని చెప్పటంతో పాడి గేదెల యాజమాని వెలుసురి రామారావు గ్రామస్తులతో చర్చించి గేదెలు మృతి చెందటానికి గల ఆచూకీ కోసం వెతుకుతున్న క్రమంలో హై వే రోడ్డు లో పనిచేస్తున్న ఒక లారీనీ మరో నీ మరో లారి లాక్కొని వెళుతున్న నేపథ్యంలో భాదితులు ఆయా లారీని లాక్కొనే కారణాలను తెలుసుకున్నారు. దీనిలో ఒక లారీకి ఎదుర పార్ట్ దెబ్బతిని ఉండగా అనుమానించిన కాట్రగడ్డ, నడింపాలెం గ్రామాల గిరిజనులు వాటిని నిలిపేశారు. దీంతో దెబ్బ తిన్న లారీకి మృతి చెందిన గేదే తల వెంట్రుకలు గుచ్చుకుని ఉండటం, యాకిస్నెంట్ అయిన ప్రదేశంలో లారీకి చెందిన ఎదుట మటగర్ర్ పడిఉండటంతో హై వే లారి ఢీ కొట్టడతోనే రెండు గేదెలు మృతి చెందినట్టు గుర్తించిన అనవాలతో ధ్రువీకరించారు. భా దితుడు ఎలుసూరి రామారావు చెందిన 2, గేదెలు రెండు లక్షల విలువ ఉంటుందని ,ఆ అమౌంట్ పూర్తిగా చెల్లిస్తేనే లారీలను వదులుతామని లేనిపక్షంలో కేసు పెడతానని తెలపటంతో గ్రామస్తులతో చర్చల అనంతరం లారీ యాజమాని 1.30 లక్షల రూపాయిలు రెండు గేదెలకు నష్టపరిహారం ఇచ్చేందుకు అంగీకరించారు . దీంతో సమస్య పరిష్కారం అయినట్టు నదింపాలెం గ్రామస్తులు, భదితుడు రామారావు తెలిపారు.

## శ్రీశైల దేవస్థానం శ్రీ స్వామి అమ్మవార్ల అన్న ప్రసాద వితరణకు విరాళం అందజేసిన మైసూర్ వ్యక్తి

**శ్రీశైలం జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్రసాద వితరణ విరాళం రూ. 1,00,116/-లను, జె. నిరంజన, మైసూర్, కర్ణాటక వారు విరాళాన్ని అందజేశారు. పర్యవేక్షకులు యం. రవికుమార్ కుఅందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి



## సంపూర్ణ యోగా తో ఆరోగ్యం

ఎంపీడీవో "జెడివి ప్రసాద్."



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ యోగా అలవరుచుకుని ఆచరిస్తే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఎంపీడీవో జీవీడీ ప్రసాద్ అన్నారు.కొయ్యూరు మండలం కొండగొకిరి లో సర్పంచ్ రేగటి ముసిలినాయుడు, ఎంపీడీవో ప్రసాద్, సెక్రటరీ,గ్రామస్తులు ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులతో ఎంపీడీవో పలు ఆసనాలను అలవర్చుకునే పద్ధతులను, యోగా చేసి ప్రయోగాత్మకంగా వారితో జరిపించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ దైనందన జీవితంలో యోగ ప్రతి ఒక్కరికి అంతర్భాగం కావాలన్నారు. యోగా చేసి ఆరోగ్యంగా ఉండాలని ఆయన సూచించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల పై మండల పరిధిలో ఎంపిక చేసిన పివిటీజి గ్రామాల్లో ఈ నెల 16 నుంచి డి ఏ మరియు జె ఏ ప్రోగ్రాం లను నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపిక చేసిన వివరాలను ఎంపీడీవో ప్రకటించారు.

## గండేపల్లి గ్రామానికి మైక్రో ఫిల్టర్ బెడ్ ద్వారా శుద్ధి చేసిన మంచినీటిని అందించేందుకు ఎస్టిమేట్ కాపీలను ఎమ్మెల్యే ఎమ్మెల్యే నెహ్రూ కు అందజేసిన గండేపల్లి టిడిపి నాయకులు




**కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండల కేంద్రంలో హైవే పక్కన ఉన్న పెద్ద చెరువు ని అభివృద్ధి చేసి అలాగే పోలవరం కాలవ నుండి గోదావరి జలాలను ఈ చెరువులోకి మోటర్ ద్వారా మళ్ళించి ఆ నీటిని మైక్రో ఫిల్టర్ బెడ్ ద్వారా శుద్ధిచేసి ఆ నీటిని ఊర్లో గల వాటర్ ట్యాంకులకు లిఫ్ట్ చేసి ఆ నీటిని గండేపల్లి గ్రామంలో గల ప్రజలందరికి కూడా తాగునీటికి గోదావరి జిల్లాలను అందజేసే ప్రక్రియకు మన ప్రియతమ నాయకులు శ్రీ శ్రీ జ్యోతుల నెహ్రూ గారు శ్రీకారం చుట్టారు. దానికి ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు 190 లక్షలు (ఒక కోటి 90 లక్షలు) కు ఎస్టిమేట్ వేయడం జరిగింది. ఆ ఎస్టిమేట్ ను గండేపల్లి గ్రామ టిడిపి నాయకులు గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావుకలిసి జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూకి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొల్లంరెడ్డి రామకృష్ణ, వెంపాటి రాజు, రెడ్డి సుబ్బారావు, వెంపాటి సతీష్, పైల వెంకన్న, ముంగర సూర్యారావు, దారా కాటయ్య, చిటికెల కన్నబాబు, పెనుగాడి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించండి

**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** భారత ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టి 11 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు పనులను ప్రజలకు వివరించాలని బిజెపి మండల అధ్యక్షుడు శివకుమార్ పేర్కొన్నారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పద్మరాజు అధ్యక్షతన కృష్ణదేవిపేట అల్లూరి పార్కులో పార్టీ కొయ్యూరు మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ప్రధానిగా రెండు పర్యాయాలు పూర్తి కాలం పని చేసి మూడో పర్యాయం సైతం ప్రధానిగా ఎంపికై 11 ఏళ్లు నిర్విరామంగా సుపరిపాలన అందజేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీ కే దక్కుతుందన్నారు. ఈ 11 ఏళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం అమలుపరిచిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థాయి నుండే ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించాల్సిన బాధ్యత పార్టీ నేతలు కార్యకర్తలపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధాని మోదీ ఈనెల 21న విశాఖ వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రిజిస్టర్ చేయించుకున్న కార్యకర్తలు నేతలు విశాఖకు తరలి వెళ్లాలని, అలాగే మిగిలిన వారంతా ఆయా గ్రామాలు ప్రాంతాలలో యోగాంధ్ర



కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పాడేరు మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ మంగతల్లి, పార్టీ జిల్లా నేత మేడిబోయిన చక్రరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సన్యాసిరావు, మండల మహిళా



అధ్యక్షురాలు అచ్యుతవాణి, ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్ జిల్లా నేత గాలి దేముడు, మండల కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరావు మల్లేష్ చిన్నిరాజు అన్నపూర్ణ సత్యవతి శక్తి కేంద్ర ప్రముఖులు, బూత్ కమిటీ అధ్యక్షులు తదితర పలువురు పాల్గొన్నారు.

# తల్లికి వందనం తో రాష్ట్రంలో తల్లులు ఆనందంతో సందడి

డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు

**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బదుగు కృష్ణ జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వ ఏడాది సంబరం తల్లులందరికీ పండుగ ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన ప్రధాన హామీ తల్లికి వందనంను ప్రజలు నమ్మి కూటమి ప్రభుత్వంకి బ్రహ్మరథం పట్టారు డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ నమ్మకాన్ని వమ్ము చేయక తల్లికి వందనం పథకం అమలు చేయటం రాష్ట్రం లో పండుగ వాతావరణం కనిపిస్తుంది, ఒక విషయం గుర్తుంచుకోవాలి వైసీపీ నాయకులు అంటే పార్టీ అధ్యక్షుడు నుంచి గ్రామస్థాయి నాయకులు వరకు ఈ పథకం విషయం చాలా విమర్శలు చేశారు వాటన్నింటినీ లెక్కచేయకుండా తనకు తెలిసిన విద్య మాటలతో కాదు చేతలతోనే చేసి చూపించిన మా నాయకుడు విజనరీ లీడర్ సంపద సృష్టికర్త గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకు తానే సాటి. విద్యా సంవత్సరం మొదలైన రోజే ఈ పథకం అమలుచేయటంతో పిల్లలు తల్లులు హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారు. విమర్శించిన వారు జేజేలు పలుకుతున్నారు. గత



ప్రభుత్వం 42లక్షల విద్యార్థులకు ఇస్తే,ఇప్పుడు మన కూటమి ప్రభుత్వం 67 లక్షల విద్యార్థులకు, పది వేల కోట్లకు పైగా భారీ నిధులు విడుదల చేయటం రాష్ట్ర చరిత్రలో, రాష్ట్రాల చరిత్రలోనే ఉండదు. గతంలో ఈ పథకం జనవరి నెలలో అమలు పరిస్తే అప్పుడు ఆ మొత్తం కోడిపందెలకు, మద్యం సేవించుటకు ఉపయోగించేవారు, ఇప్పుడు విద్యార్థుల స్కూల్ ఫీజులు, పుస్తకాలు, ఇతర అవసరాల కోసం ఉపయోగపడతాయని తల్లులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కరు ఉంటే 13000 ఇద్దరూ ఉంటే 26000 ముగ్గురు ఉంటే 39,000 నలుగురు ఉంటే 52,000 అలా ఒక్కొక్కరికి 13000 చొప్పున తల్లుల ఖాతాలో జమవుతున్నాయి అన్నారు ఈ సందర్భంగా మండల మహిళా అధ్యక్షురాలు డాక్టర్



గ్లోరి యానెట్ సొపాటి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శాసనసభ్యులు నరేంద్ర వర్మ చిత్రపటానికి గ్రామ ప్రజలతో కలిసి పాలాభిషేకంచేసి కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు తల్లికి వందనం పడింది తల్లులు హ్యాపీ,పాఠశాలల్లో పుస్తకాలు యునిఫాం సహా మొత్తం మెటీరియల్ నెంబర్ వన్ క్వాలిటీ తో ఇచ్చారు పిల్లలు హ్యాపీ విద్యార్థుల తల్లులు ఇక కార్యక్రమంలో గ్రామ పార్టీ కార్యదర్శి చందోలు రవి కిరణ్ బర్మా జాన్ బాబు, మరియు మహిళలు పాల్గొన్నారు.

## యోగా ఆంధ్రాలో పాల్గొన్న నాయకులు




**జిల్లా నాతవరం మండలం జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో శనివారం గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన యోగ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది గ్రామ పెద్దలు నాయకులు పాల్గొని యోగా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన జూన్ 21 యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించాలని దానికి ముందుగా ప్రతిరోజు ఉదయాన్నే యోగ క్లాసులు నిర్వహించడం జరుగుతుందని ఈ యోగా క్లాసుల్లో పాల్గొని ఉండటం వల్ల మంచి ఆరోగ్యం గా ఉంటుందని ఈ యోగా గురించి ప్రతి ఒక్కరికి తెలియజేసే బాధ్యత మన అందరి పైన ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పారుపల్లి కొండబాబు పైల పోతురాజు నేతల విజయకుమార్ పోలిరెడ్డి చిన్నరాజు వివిధ శాఖల ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రభుత్వ హాస్పటల్ కి తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లాలంటే నరకాన్ని చూడవలసిందే.




**అల్లవరం జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రికి వెళ్లేదారిలో అధ్వాన్న పరిస్థితి.ఇదే మార్గంలో పలు మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు. తహసీల్దార్, వెలుగు కార్యాలయాలతోపాటు ఆర్బీకే, గ్రంధాలయం ఉండడంతో నిత్యం పదుల సంఖ్యలు రాకపోకలు సాగించే ప్రజలు. బురదమయంగా మారిన రోడ్డుతో జారిపడుతున్న కార్యాలయ సిబ్బంది, ప్రజలు. చినుకు పడితే చాలు రోడ్డు అంతా బురద మయంగా మారుతున్న వైనం. ద్విచక్రవాహన దారులు, నడిచివెళ్లేవారికి తప్పని ఇబ్బందులు. ఆసుపత్రికి వస్తూ జారివడ్డ వైద్యురాలు.. దీంతో అక్కడున్న కంకరతో బురదను గుంతల్లో పూడ్చే ప్రయత్నం చేసిన ఆసుపత్రి సిబ్బంది. ఈ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలతోనే కాలం వెల్లదీత. ఈ రోడ్డువెంబడి ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే సామాన్యప్రజలు తీవ్ర అసహనం. కనీసం తాత్కాలికంగానైనా రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని ప్రజలు ఆరోపిస్తున్నారు.



## చందోలు గ్రామ ప్రజలకు కలుషిత నీరు దిక్కు

స్పందించని పంచాయతీ అధికారులు

ప్రజల ప్రాణాలతో చెలగాటం




**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బదుగు కృష్ణ జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలంలోని చందోలు పంచాయతీలో గత వారం రోజుల నుండి సురక్షిత మంచినీటి పథకం ద్వారా కలుషిత నీరు సరఫరా చేస్తున్నారని గ్రామ ప్రజలు వాపోతున్నారు ఈ కలుషిత నీరు కనీసం కనీస అవసరాలు కు కూడా పనికి రాకుండా ఉన్నాయని రంగు మారిన కలుషిత నీరు మడ్డిగా పంచాయతీ పంచాయతీ కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్నప్పటికీ అధికారులు ఎందుకు స్పందించడం లేదని పలువురు మండిపడుతున్నారు గ్రామపంచాయతీ అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్నప్పటికీ తమకి ఇదేమి పట్టినట్టుగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన చెందుతున్నారు ఈ కలుషిత నీటిని ప్రజలు త్రాగితే రోగాల బారిన పడతారని ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు స్పందించి మంచినీటిని సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టాలని ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా చందోలు గ్రామ ప్రజలు కోరుచున్నారు

## కాత్రేనికోన తహసీల్దార్గా సుబ్బలక్ష్మీ



**కాత్రేనికోన జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** సాధారణ బదిలీల్లో భాగంగా ముమ్మిడివరం తహసీల్దారుగా పనిచేస్తున్న సుబ్బలక్ష్మి కాత్రేనికోనకు నేడు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో కోటనందూరులో పనిచేస్తున్న సుభాష్ నియమితులయ్యారు. ముమ్మిడివరం నియోజకవర్గంపై అవగాహన ఉందని తహసీల్దార్ సుబ్బలక్ష్మీ అన్నారు.

## ప్రత్తిపాడు గ్రామంలో మురళిరాజు పర్యటన

పలు కుటుంబాలను పలకరించిన మురళిరాజు



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజవర్గం జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడు గ్రామానికి చెందిన దొడ్డ సత్తిబాబు తండ్రి ఇటీవల కాలంలో స్వర్గస్తులయ్యారు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి పలికిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరరావు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తిరుమల పాదయాత్ర చేస్తున్న సీతారామ శర్మ కు ఆతిథ్యం అందించిన పాలచర్ల నాగేంద్ర చౌదరి




**కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం చిక్కుడుపాలెం గ్రామంలో సీతారామ శర్మ , ఒక మంచి దృఢ సంకల్పంతో, హిందూ ధర్మం కోసం ధర్మ రక్షణ కోసం ఆ ఊరిలో పాండవ నది దగ్గరలో భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా సుమారుగా 80 దేవాలయాలు నిర్మించాలని సంకల్పంతో ప్రారంభించి భూగర్భ శివాలయం నిర్మించి మిగతా దేవాలయాలు త్వరగా పూర్తవ్వాలని కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి మొక్కుకుని కాలినడకన తీర్థయాత్ర చేస్తూ తిరుపతి బయలుదేరిన శర్మ జగ్గంపేటలో భారతీయ ధర్మ పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ యువనాయకులు శ్రీ పాలచర్ల నాగేంద్ర చౌదరి ఆతిథ్యం ఇచ్చి వారిని సత్కరించి వారి ఉండడానికి వసతి ఏర్పాటు భోజనం వసతి ఏర్పాటు చేసి ఆ యొక్క పుణ్యక్షేత్రం వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. శర్మ మాట్లాడుతూ నాగేంద్ర చౌదరి గురించి తెలుసుకొని నేను చాలా సంతోషపడ్డాను ఈయన చేసే ధర్మకార్యాలు హిందూ ధర్మం కోసం పాటుపడుతున్న విధానం గోసమరక్షణా కార్యక్రమం చాలా అభినందనీయమని తెలియజేశారు, ఈ సందర్భంగా శర్మ నాగేంద్ర చౌదరిని ఆశీర్వదిస్తూ దీవిస్తూ ఇంకా ఎన్నో ధర్మకార్యాలు చేయాలని హిందూ ధర్మం కోసం పాటుపడాలని గోవుల్ని రక్షిస్తున్న మీకు ఆ పరమేశ్వరుడు ఆశీస్సులు ఉండాలని దీవించిన సీతారామా శర్మ.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో





## ప్రపంచ రక్తదాతల దినోత్సవం ..

**రంగారెడ్డి జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదర్శ్ నగర్ కమ్యూనిటీ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానం. రక్తం శరీరానికి ఇంధనం వంటిదన్నారు,ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం జూన్ 14వ తేదీన ప్రపంచ రక్తదాతల కార్యక్రమాన్ని ఒక నినాదంతో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం నినాదం ' రక్తదానం చేయండి ఆశను ఇవ్వండి - కలసి మనం ప్రాణాలను కాపాడుకుందామన్నారు,ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం స్వచ్ఛంద రక్తదానం పట్ల ప్రజలలో ఉన్న అపోహలను తొలగించి, రక్తదానం చేసేందుకు వారిని చైతన్య పరచడంతో పాటు రక్తదాతలకు కృతజ్ఞతలు తెలియ చేయాలన్నారు,పౌష్టికాహార లోపం ఉన్నవారికి, వ్యాధి నిరోధక శక్తి మందగించిన వారికి, ప్రమాదాలలో గాయపడిన వారికి, అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన వారికి, యుద్ధ సమయంలో క్షతగాత్రులైన సైనికులకు, ప్రసవ సమయంలో గర్భిణులకు, తలసీమియా వ్యాధి గ్రస్తులకు రక్తం అవసరం పడుతుంది. రక్తం అవసరానికి తగినంత లభ్యత లేదు. సైన్స్ ఎంత అభివృద్ధి చెందినా రక్తం మానవ శరీరంలో మాత్రమే తయారవుతుంది. దేశవ్యాప్తంగా 4 కోట్ల యూనిట్ల రక్తం అవసరం అవుతుండగా 40 లక్షల యూనిట్లు మాత్రమే దొరుకుతుందన్నారు. దేశ జనాభాలో 50 శాతం మంది రక్తదానానికి అర్హులే. కాని ప్రతి 1000 మందిలో కేవలం నలుగురు మాత్రమే రక్తదానానికి ముందుకు వస్తున్నారు. సంపూర్ణ ఆరోగ్యవంతులైన స్త్రీ, పురుషులు 18 నుండి60 సంవత్సరముల నుండి సంవత్సరముల వరకు రక్తదానం చేయవచ్చు. పురుషులైతే ఒక సంవత్సరములో మూడు నుండి నాలుగు మార్లు రక్తదానం చేయవచ్చు. స్త్రీలు రెండు పర్యాయములు ఇవ్వవచ్చున్నారు. రక్తదానం చేయడం వలన ఒకరి ప్రాణాన్ని కాపాడామనే ఆత్మ సంతృప్తి మనకు కలుగుతుంది. రక్తదానం అధిక బరువు తగ్గడంలో సహాయ పడుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. గుండె జబ్బులు, క్యాన్సర్ ల వంటి రోగాల బారిన పడకుండా కాపాడటంతో పాటు మానసిక ఆరోగ్యానికి మేలు చేస్తుంది. రక్తదానం వలన ఇటువంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయి. కావున అర్హులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు.కార్ల్ ల్యాండ్ స్టీనర్ 1868 జూలై 14న ఆస్ట్రేలియాలో జన్మించాడు. ఆయన జీవశాస్త్రవేత్త మరియు వైద్యుడు. ఆయన మానవరక్తంలో గ్రూపులను కనుగొన్నాడు. దానికి గాను ఆయనకు 1930లో శరీరధర్మశాస్త్రానికి సంబంధించి నోబెల్ బహుమతి లభించింది. ఆయన పోలియో వైరస్ ను కూడా కనిపెట్టాడు. ఆయన చేసిన సేవలకు గాను ఆయన జన్మదినమైన జూన్14ను ఆయన గౌరవార్థం ప్రపంచ రక్తదాతల దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు,ఈ సందర్భంగా కర్మయోగులైన 20 మంది రక్తదాతలకు ఆత్మీయ సత్కారము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, అమ్మయ్య చౌదరి, పాలం శ్రీను,జి.వి. రావు, ప్రేమ్ సింగ్, బసవరాజు, కుర్రా మహేష్ బి,సుధాకర్, బోయిన మహేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, రామారావు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# గెద్దనాపల్లిలో ఒకే కుటుంబంలో ఐదుగురు పిల్లలకు తల్లికి వందనం 65,000 అందుకున్న తల్లిదండ్రులు

## చంద్రబాబుకు, పవన్ కళ్యాణ్ కు, లోకేష్ కు, జ్యోతుల నెహ్రూకు కృతజ్ఞతలు తెలియజేసిన కుటుంబం



**కాకినాడ జిల్లా కిర్లంపూడి జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** ఒకే ఇంట్లో ఐదుగురు పిల్లలకు.. ఒకేసారి రూ.65 వేలు.. 'తల్లికి వందనం' నగదు బ్యాంకు ఖాతాలో జమ అవ్వడంతో కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి గ్రామంలో కోనా గణేశ్వరరావు రామ తులసీ దంపతుల కుటుంబంలో అంతులేని ఆనందం కనిపిస్తోంది. శనివారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ వారి ఇంటి వద్దకు వెళ్లి వారి పిల్లలు ధనలక్ష్మి, దినేష్, ధనుష్, రాము, లక్ష్మణ్ లను పేరుపేరునా పలకరించి వారు చదువుకుంటున్న చదువుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు తమ పిల్లల చదువుకు సాయం చేసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్, మా ఎమ్మెల్యే అయిన మీకు కుటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని గత ప్రభుత్వంలో ఒక్కరికే అమ్మబడి వచ్చేదని ఇప్పుడు మా పిల్లలందరికీ తల్లికి వందనం రావడంతో మా పిల్లలందరినీ చక్కగా చదివించుకుని ప్రయోజకులను చేసుకుంటానని ఆమె ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చదరం చంటిబాబు,భూపాలపట్నం ప్రసాద్, సూరిశెట్టి వెంకట శివ, బోదిరేడ్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# బిశెట్టి సూరిబాబు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా కిర్లంపూడి జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు బీశెట్టి సూరిబాబు సోదరుడు బీసెట్టి శివ ఇటీవలే మరణించడంతో శనివారం గెద్దనాపల్లి లో వారి స్వగృహం నందు జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు జ్యోతుల నెహ్రూ సూరిబాబు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు, గెద్దనాపల్లి మాజీ సర్పంచ్ సూరిశెట్టి వెంకట శివ కాళ్ల వెంకటేష్, సూరిశెట్టి శ్రీను, ముల్లేటి గంగారావు, పెదకం శెట్టి మల్లారావు, మొయిళ్ళ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల ఎఫెక్ట్... ఆ మూడు పథకాలు అమలు రైతులకు గుడ్ న్యూస్



**హైదరాబాద్ జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** అన్నదాతలకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పే సమయం ఆసన్నమైంది, రైతులు కోరిన విధంగా రైతు భరోసా డబ్బులను ఖాతాల్లో వేసేందుకు సిద్ధమైంది,జూలై నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భావిస్తున్న ప్రభుత్వం ఆ లోపే అన్ని రకాల నిధులు విడుదల చేసేందుకు కసరత్తు చేస్తోంది. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధిపొందాలని భావిస్తున్న ప్రభుత్వం ఎన్నికలకు ముందే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని భావిస్తోంది. అందులో భాగంగా ఈ నెలలో వానాకాలం రైతు భరోసా నిధులు జమచేసేందుకు కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలోనే నిధుల సమీకరణపై దృష్టి సారించిన ప్రభుత్వం రిజర్వుబ్యాంకు నుంచి రూ. 3 వేల కోట్ల అప్పు తీసుకుంది. ఈ మొత్తంతో పాటు మరో రూ.4వేల కోట్లకు కూడా ఇండెంటు పెట్టినట్లు తెలిసింది. ప్రభుత్వం చేతికి డబ్బులు రాగానే పెట్టుబడి సాయం వేయనుంది.గత ప్రభుత్వం రైతు బంధు పథకం కింద ఎకరాకు రూ.5 వేల చొప్పున పంపిణీ చేసింది. దానికోసం సీజన్కు రూ.7,500 కోట్లు ఖర్చు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పేరుతో 2023- 24 యాసంగి సీజన్లో 1.52 కోట్ల ఎకరాలకు రూ.7,625 కోట్లు పంపిణీ చేసింది. అయితే వందల ఎకరాలు ఉన్నవారికి కూడా రైతు భరోసా నిధులు పడుతున్నాయన్న కాంగ్రెస్ ప్రక్షాళన మొదలు పెట్టింది. దీనికోసం వానాకాలం రైతుభరోసా ఇవ్వలేదు.ఇక మొన్నటి యాసంగి సీజన్లో 4 ఎకరాల లోపు ఉన్న 57లక్షల మంది రైతులకు మాత్రమే రైతుభరోసా అమలు చేసింది ఆ లెక్కన 84 లక్షల ఎకరాలకు రూ. 5,058 కోట్లు మాత్రమే పంపిణీ చేసింది. ఈ వానాకాలం రైతుభరోసా ఎన్ని లక్షల ఎకరాలకు ఎంతమంది రైతులకు ఇస్తారు అనే క్లారిటీ లేదు. కానీ మొత్తం మీదా స్థానిక సంస్థల ఎన్నికల ముందే రైతు భరోసా ఇవ్వాలని భావిస్తోంది.ఇక స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమైన ప్రభుత్వం ఇటీవలె ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ పెంచింది. రైతు భరోసాతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే రేషన్కార్డుల జారీ ప్రక్రియను కూడా వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ప్రభుత్వం మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఆరు గ్యారంటీల పేరుతో మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, గృహజ్యోతి, యువ వికాసం, చేయూత వంటి పథకాలను ప్రకటించింది. వీటిలో కొన్నింటిని అమలు చేస్తోంది. అయితే రేషన్ కార్డుల పంపిణీ పూర్తి కాలేదు. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ఈ మధ్యే ప్రారంభించింది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ, రేషన్ కార్డుల పంపిణీ త్వరిత గతిన అమలు చేయాలని నిర్ణయించింది. ఇదిలా ఉండగా ఈ నెల నాలుగో వారంలో మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో స్థానిక ఎన్నికలతో పాటు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులపై చర్చించనున్నారు. ఆ తర్వాతే స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీల్లో స్తబ్ధత నెలకొన్న పరిస్థితుల్లో స్థానిక ఎన్నికలకు వెళ్లి లబ్ధి పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. దానికోసం ఈ నెల ఆఖరుకు నోటిఫికేషన్ ఇచ్చి జూలైలో ఎన్నికలు నిర్వహిస్తే ఎలా ఉంటుందనే విషయమై ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ప్రభుత్వం అన్ని రకాలుగా తమకు మేలు జరుగుతుంది భావిస్తేనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉంది. స్థానిక ఎన్నికలకు సిద్ధమైతేనే పథకాల అమలును వేగవంతం చేసేందుకు అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం



**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** భీంగల్ పట్టణ కేంద్రంలో శనివారం నాడు సర్వ సమాజ భవనంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించిన పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం చేస్తుందని తన మాటల్లో చెప్పుకొచ్చారు ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం లో భీమ్గల్ పట్టణ కేంద్రంలో సీఎంఆర్ ఎఫ్ ఎఫ్ చెక్కులు 20 మంది లబ్ధిదారులకు చెక్కులు ఇవ్వడం జరిగింది బాల్కొండ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సూచన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సాయంతో ఈరోజు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది కావున భీమ్గల్ పట్టణ ప్రజలు చాలా సంతోషకరంగా ఈ చెక్కులు తీసుకోవడం జరిగింది లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జేజే నరసయ్య ఎస్సీ సెల్ అధ్యక్షులుపర్సఅనంతరావు సర్వ సమాజ్ కమిటీ అధ్యక్షుడు నీలం రవి సీనియర్ నాయకులు షాదుల్లా దావూద్ భీంగల్ అంజుమన్ కమిటీ అధ్యక్షుడు అంజుమ్ తోట సతీష్ వాక మహేష్ నలుగురి శ్రీను రెహమాన్ సాయిబాబా మందుల కిరణ్ విక్రమ్ రాము భూషణ్ పత్రి రాజేందర్ సిహెచ్ రాజన్న మొండి దినేష్ విక్రం తదితులు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు పాల్గొన్నారు

# మోడీ నిర్ణయం ట్రిపుల్ తలాక్ , వక్ఫ్ బోర్డు సవరణ , ఆర్టికల్ 370 రద్దు బీజేపీ విజయాలు









## రక్షణ వ్యవస్థ కట్టుదిట్టం చేయడంలో మోదీ ప్రభుత్వం సఫలం అయ్యింది.

## కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధాని పదవి చేపట్టి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా కార్యాలయంలో గత 11 సంవత్సరాలుగా మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలపై లిపోటో ప్రదర్శన(ఎగ్జిభిషణ్) ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఈ ప్రదర్శన నని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు సాధించిన విజయాలపై ముద్రించిన కరపత్రాన్ని విడుదల చేయటం జరిగింది. అనంతరం వికసిత భారత్ - 2047 లక్ష్యంపై బిజెపి కార్యకర్తలు ప్రతిజ్ఞ చేయటం జరిగింది. ఈ సందర్భంగా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ 11 సంవత్సరాలుగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకొని నాయకుడు మోదీ అని నిరంతరం దేశ అభివృద్ధికి పాటు పడుతున్న వ్యక్తి అని అన్నారు. అన్నదాతలకు అండగా నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ట్రిపుల్ తలాక్ రద్దు, వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు, ఆర్టికల్ 370 రద్దు వంటి సాహసోపేత నిర్ణయాలు నరేంద్ర మోదీ సొంతం అని అన్నారు. రక్షణ వ్యవస్థ కట్టుదిట్టం చేయడంలో మోదీ ప్రభుత్వం సఫలం అయ్యిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు, ప్రధాన కార్యదర్శులు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు వీపుల్, పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ నరేందర్, శ్రీనివాస్ నాయకులు సురేష్, వేణు, సంతోష్ రెడ్డి, రవీందర్, రాజు, విటల్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం శిక్షణ సమితి ఆధ్వర్యంలో నోటుబుక్స్ పంపిణీ

## సంఘం అధ్యక్షుడు దోమల శ్రీధర్



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** రామారెడ్డి మండల కేంద్రంలో గల పద్మశాలి సంఘం కుల బంధువుల విద్యార్థిని విద్యార్థులకు ఎల్కేజీ నుండి 12వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ సమితి ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు దోమల శ్రీధర్, శిక్షణ సమితి అధ్యక్షులు ఎల్లగొండ సంతు నోటుబుక్కులు పంపిణీ చేయడం జరిగింది. సంఘ అధ్యక్షులు దోమల శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పద్మశాలి విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ సమితి ఆధ్వర్యంలో నోటుబుక్కులు పంపిణీ చేయడం జరుగుతుంది. అదేవిధంగా పదవ తరగతిలో మొదటి, రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ సమితి ఆధ్వర్యంలో వెండి మెడల్స్ ను కూడా అందించడం జరుగుతుంది. కాబట్టి పద్మశాలి విద్యార్థిని విద్యార్థులు మంచి ప్రతిభ చూపి రామారెడ్డి పద్మశాలి సంఘం కు మంచి పేరు తీసుకురావాలని తెలుపడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి సంఘ అధ్యక్షుడు దోమల శ్రీధర్, సెక్రటరీ సుప్పని రవి, శిక్షణ సమితి అధ్యక్షుడు ఎల్లగొండ సంతు, కార్యదర్శి మాదాసి శ్రీనివాస్, సంఘ ఉపాధ్యక్షులు కాముని కృష్ణ,కోశాధికారి భూపతి శ్రీనివాస్, ఆడిటర్ దుర్గాప్రసాద్ సభ్యులు అల్లం మధు,చుక్క పురం గణేష్ , మరియు సంఘసభ్యులు బత్తినీ గంగరాజు, సిరిపురం రాజేందర్, యూత్ అధ్యక్షుడు భూపతి నాగరాజ్ ,దొడ్ల స్వామి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక టిప్పర్ పట్టివేత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం వాడి గ్రామంలో అక్రమంగా ఇసుక నింపుకొని వెళ్తున్న టిప్పర్ ను పట్టుకొని కేసు నమోదు చేశారు. పాల్వంచ మండలం వాడి గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిఫన్ను పట్టుకొని చేస్తున్నట్లు మాచారెడ్డి ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు. పాల్వంచ, మాచారెడ్డి మండలాల్లో ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

# బెస్ట్ బ్లడ్ డోనర్ అవార్డును గెలుచుకున్న కామారెడ్డి జిల్లా కలెక్టర్..!






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాదులోని రాజ్ భవన్ లో రాష్ట్ర గవర్నర్ %డ% ప్రెసిడెంట్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ స్టేట్ చేతుల మీదుగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఎంతో ప్రతిష్టాత్మకమైన బెస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు శనివారం అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక కామారెడ్డి జిల్లా కలెక్టర్ కు మాత్రమే ఈ అవార్డు రావడం గమనార్హం. గత సంవత్సరంనుండి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులుగా చేసిన సేవలకు గాను ముఖ్యంగా జిల్లాలో ఎక్కువ సంఖ్యలో రక్తదాన శిబిరాలు ప్రభుత్వపరంగా నిర్వహించడం వలన ఈ ప్రత్యేక అవార్డు పొందడం జరిగింది. ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ ఎం రాజన్నతో కలిసి జిల్లా అధికారులు అందరితో రక్తదాన విషయంలో సమీక్ష జరిపేవారు. ప్రతి జిల్లా అధికారులు వారి సిబ్బంది తప్పక రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని మోటివేట్ చేయడం మూలంగా ప్రతి నెల రెండు ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది విరివిగా రక్తదానం చేసేవారు. ఇలా సేకరించిన రక్త యూనిట్లను జిల్లాలోని పేద ప్రజల ఆరోగ్య అవసరాల కొరకు వినియోగించేవారు. అవార్డును స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజల ఆరోగ్య అవసరాల దృష్ట్యా విరివిగా రక్తదాన శిబిరాలు నిర్వహించి రక్తాన్ని సేకరించి ప్రజల ఆరోగ్య అవసరాల నిమిత్తం అందించినందుకు చేసిన కృషికిగాను గవర్నర్ అవార్డు రావడం గర్వకారణమని, జిల్లా కలెక్టర్ గా మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులుగా ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని, రక్తాన్ని స్వీకరించడంలో తనతో పాటు కృషిచేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ రాజన్న, వైస్ చైర్మన్ నాగరాజు గౌడ్, స్టేట్ ఎంసీ మెంబర్ సంజీవరెడ్డి, ఐఆర్సిఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులు, జిల్లా ప్రజలు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇకముందు కూడా ఈ సేవలను కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

# ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించిన ప్రముఖ నిత్య గ్యాస్ట్రో అండ్ లివర్ క్లినిక్ నిర్వాహకులు



**శేరిలింగంపల్లి జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్లో ఇటీవల పెరుగుతున్న ఫ్యాటీ లివర్ రోగులను దృష్టిలో పెట్టుకుని చందానగర్ నిత్య గ్యాస్ట్రో అండ్ లివర్ కేర్ క్లినిక్ లో ఉచిత ఫైబ్రో స్కాన్ క్యాంపును నిర్వహించారు.శనివారం నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపులో నిత్యా డయాగ్నస్టిక్ సెంటర్ హాస్పిటల్ ఎండి డాక్టర్ మిథున్ జక్కన్ మాట్లాడుతూ రక్తదానం ఆవశ్యకత గురించి విరివిగా రక్తదానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు,ఈ హెల్త్ క్యాంపులో దాదాపు 50 మందికి పైగా ఉచిత ఫైబ్రో స్కాన్ పరీక్షలు నిర్వహించారు.ఈ ఫైబ్రో స్కాన్ పరీక్ష వల్ల రోగులకు అతి తక్కువ సమయంలో అత్యంత ఖచ్చితత్వంతో కాలెయంలో పెరుగుతున్న కొవ్వును కనిపెట్టే అవకాశం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి క్యాంప్ లను తరచుగా నిర్వహిస్తున్నామని, దీని వల్ల రోగాన్ని తొందరగా కనిపెట్టి తగు జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంటుందని ఇలాంటి క్యాంపుల వల్ల ప్రజలకు వారు ఆరోగ్యం పట్ల మెరుగైన అవగాహన కల్పించవచ్చని ఉద్దేశంతోనే ఈ క్యాంప్ లను నిర్వహిస్తున్నామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాల ని కోరారు

# ఓబీసీల పోరుబాట పుస్తక ఆవిష్కరణ

## ఐ.ఏ.ఎస్ .అధికారి పరికిపండ్ల నరహరి పృథ్వీరాజ్....






**రంగారెడ్డి జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** రచయిత పి.నరహరి పృథ్వీరాజ్ సింగ్ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో ఈటెల రాజేందర్, మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, బృందం నాంపల్లి నందమూరి తారక రామారావు ఆడిటోరియం తెలుగు విశ్వవిద్యాలయంలో బీసీల పోరుబాట పుస్తక ఆవిష్కరణ జరిగింది. ఐ.ఏ.ఎస్ .అధికారి పరికిపండ్ల నరహరి పృథ్వీరాజ్....బీసీల పోరుబాట.... పుస్తకాన్ని రచించడం జరిగిందని బీసీ నేత పేరు రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు.పుస్తక ఆవిష్కరణ తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన సమావేశానికి అన్ని పార్టీల ముఖ్యంగా బీసీ సామాజిక వర్గాల నాయకులు భేరి రామచందర్ యాదవ్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ వనపర్తి జిల్లా గొర్రెల మేకల సహకార సంఘం అధ్యక్షులు మధు యాదవ్ మురలీధర్ దేశ్ పాండే, యాదవ్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు లక్ష్మీ యాదవ్, బెంగళూరు బీసీ నాయకులు లక్ష్మణ్ యాదవ్, బేరి చంద్రశేఖర్ యాదవ్, అనే కమంది పెద్దలు అభిమానులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు .

## బిబిపేట పెద్ద చెరువులో పడి యువకుడు దుర్మరణం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రంలో పెద్ద చెరువు లో గల ఒక కుంటలో చేపల వేటకు వెళ్లిన గుర్రం లక్ష్మణ్ (40) రాత్రి 10 గంటల వరకు రాకపోయేసరికి రాత్రి నుండి కుటుంబ సభ్యులు వెతుక సాగారు. ఉదయం బీబీపేట చెరువు లో గల ఒక కుంట దగ్గర చెప్పులు సైకిల్ ఉన్న దని సమాచారం తెలుసుకున్న కుటుంబీకులు అక్కడి కుంటలో వలవేసి చూడగా వలకు చిక్కిన లక్ష్మణ్ శవాన్ని బయటకు తీశారు. సమాచారం అందుకున్న బీబీపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరి పంచనామా చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ కు పంపించడం జరిగింది. మృతుడికి భార్య మంజుల, కూతురు శిరీష కుమారుడు నిఖిల్ ఉన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియామకం ఆయిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా సీఎం రేవంత్ రెడ్డి కి పుష్పగుచ్చం అందించారు. తనకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సీఎం కోరినట్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. కామారెడ్డిలో పార్టీ పరిస్థితిని సీఎం అడిగి తెల్సుకున్నారని తెలిపారు. కామారెడ్డి అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వాలని కోరగా, సీఎం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## విమాన ప్రమాద మృతులకు మాజీ ఎంపీ భరత్ సంతాపం





**రాజమహేంద్రవరం, జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతులకు మాజీ ఎంపీ, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. స్థానిక వి ఎల్ పురం, మార్గాని ఎస్టేట్స్ లోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విమాన ప్రమాద మృతులకు సంతాపంగా రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈసందర్బంగా భరత్ మాట్లాడుతూ ఈ దుర్ఘటన అందరి హృదయాలను కలిచివేసిందన్నారు. ఉభయ రాష్ట్రాల బిసి జేఏసీ చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పవన్ నాయకత్వంలో
# తిరుగులేని అభివృద్ధి : ప్రత్తిపాటి

పార్టీకోసం కష్టపడే వారికే పదవులు అనడానికి హరిబాబే నిదర్శనం

కేంద్రమంత్రిగా పెమ్మసాని రాష్ట్రాభివృద్ధితో పాటు, గుంటూరుజిల్లా ప్రగతికి కృషిచేస్తున్నారు.

వడ్రాణం హరిబాబు ప్రమాణస్వీకారోత్సవంలో మాజీమంత్రి ప్రత్తిపాటి





**చిలకలూరిపేట జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** పార్టీకోసం కష్టపడే నాయకులు, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత, పదవులు లభిస్తాయి అనడానికి వడ్రాణం హరిబాబే నిదర్శనమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం గుంటూరులో జరిగిన గుంటూరు జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (జీ.డీ.సీ.ఎమ్.ఎస్) ఛైర్మన్ వడ్రాణం హరిబాబు పదవీప్రమాణ స్వీకారోత్సవంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి ప్రత్తిపాటి పాల్గొన్నారు. కష్టకాలంలో హరిబాబు పార్టీకోసం కష్టపడ్డారు కాబట్టే, హరిబాబుకు తగిన గుర్తింపు లభించిందని, గతంలో కంటే టీడీపీలో పదవులు ఆశించేవారి సంఖ్య పెరిగిందని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజాభిప్రాయం ప్రకారమే పదవులు ఇస్తామని ఇప్పటికే అధినేత చంద్రబాబు, యువనాయకుడు లోకేశ్ స్పష్టం చేశారన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే, ప్రస్తుతం టీడీపీ నాయకత్వం రాష్ట్రానికి ఎంతో అవసరమనే వాస్తవాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. గుంటూరు ఎంపీ, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ రాష్ట్రాభివృద్ధితో పాటు, జిల్లా అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రత్తిపాటి కొనియాడారు. శంకర్ విలాస్ ఆర్వోబీ సహా పలు ప్రధాన ఆర్వోబీల నిర్మాణానికి పెమ్మసాని విశేష కృషిచేశారన్నారు. తనను గెలిపించిన గుంటూరు ప్రజల రుణం తీర్చుకోవడానికి పెమ్మసాని ఎంతో కృషి చేస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు.

## శ్రీ కోదండరామ కళ్యాణ ఆహ్వాన పత్రిక ఆవిష్కరించిన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు



**గొలుగొండ జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం జానకిరాంపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కోదండ రామ స్వామి వారి నాలుగో వార్షికోత్సవం కళ్యాణ ఆహ్వాన పత్రికను కమిటీ సభ్యులు స్పీకర్ కు అందజేశారు జూన్ 18 జరిగే కోదండ రామస్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని కోరి ఆహ్వాన పత్రికతో పాటు గోడ పత్రికను కూడా అందజేశారు మూడు రోజులపాటు నిర్వహించే కళ్యాణ మహోత్సవం జూన్ 17 ఉదయం 8 గంటలకు కళ్యాణమూర్తుల ను అలంకరించి గ్రామోత్సవం నిర్వహిస్తారు జూన్ 18 బుధవారం శ్రీ కోదండ రామస్వామి కళ్యాణం ఆలయ ప్రాంగణంలో ఉదయం 9 గంటల కు ప్రారంభించినట్లు తెలిపారు. జూన్ 19 గురువారం ఉదయం స్వామివారికి పంచ అమృత స్నానం సాయంత్రం 6 గంటలకు శ్రీ పుష్పయాగం నిర్వహిస్తున్నామని. ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్న దంపతులు విజయ్ రాజేష్ దంపతులు హాజరుకావాలని కోరామని. కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కళ్యాణ మహోత్సవానికి. అందరూ ఆహ్వానితులే నని 18వ తారీకు కళ్యాణం అనంతరం భారీ అన్న సమరాధన ఏర్పాటు చేశామన్నారు. ఆహ్వానితులంతా కళ్యాణాన్ని కనులారా వీక్షించి ధరించాలన్నారు ఈ కళ్యాణానికి అనకాపల్లి జిల్లాతో పాటు విశాఖపట్నం తూర్పుగోదావరి పశ్చిమగోదావరి జిల్లాల నుండి కూడా అధితులు సహాయకర్తలు దాతలు హాజరవుతున్నారని జిల్లా నుంచి అన్ని గ్రామాల ప్రజలకు ఆహ్వానం పంపామని కమిటీ సభ్యులు తెలిపారు.

# తల్లికి వందనం పథకం అమలు, చంద్రబాబు, మోడీ,పవన్ కళ్యాణ్ ప్రత్తిపాటి చిత్రపటాలకు పాలాభిషేకం



**చిలకలూరిపేట జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఒక్కొక్క హామీని నిలబెట్టుకునే దిశగా పరుగులు తీస్తున్న కూటమి ప్రభుత్వం,ఇటివల అమలు పరచిన తల్లికి వందనం కార్యక్రమం ప్రతీ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిందని, దానిని పురస్కరించుకుని కూటమి ప్రభుత్వానికి మద్దతుగా 9 వ వార్డు పరిధిలోని నెహ్రూ నగర్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద కూటమి పార్టీ నేతలు ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పార్టీ నేతలు పాలాభిషేకం చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ముందుగా పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, పార్టీ అధికార ప్రతినిధి మురకొండ మల్లిబాబు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం కూటమి పార్టీ నేతలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మహిళలు తమ ఖాతాలలో నిన్న తల్లికి వందనం డబ్బులు జమ అయ్యాయని, గతంలో కుటుంబంలో ఒక్క విద్యార్థికి మాత్రమే అమ్మ ఒడి పథకాన్ని అమలు పరిచారని, కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి పథకాన్ని అమలు చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. మాజీ మంత్రి వర్యులు, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో నియోజకవర్గ సమగ్ర అభివృద్ధితో పాటు, రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలతో నియోజకవర్గంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని ఈ సందర్భంగా పార్టీ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గోపిదేశి వెంకట్, కార్యదర్శి మామిళ్ళ దాసు, పార్టీ సీనియర్ నేతలు జొన్నలగడ్డ ఫ్రాన్సిస్, బడేమియా, శిఖా నాగరాజు,హనీఫా, ఒంటిపులి వెంకట్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# సీఎం.ఆర్.ఎఫ్ సాయం... వ్యాధిగ్రస్తులకు వరం : ప్రత్తిపాటి





బాధితులకు రూ.30 లక్షల విలువైన చెక్కులు, ఎల్.ఓ.సీ అందించిన మాజీమంత్రి.

పేదల బాధలు తెలిసిన వ్యక్తి కాబట్టే, అధికారంలోకి రాగానే చంద్రబాబు సహాయనిధి పంపిణీని పునరుద్ధరించారు

**చిలకలూరిపేట జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** వివిధ రకాల దీర్ఘకాల వ్యాధులు, తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడే పేదల్ని సీఎం.ఆర్.ఎఫ్ సాయం వరంలా ఆదుకుంటోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. దీర్ఘకాలిక రోగాలు, వ్యాధులతో బాధపడుతున్న 32 మంది వ్యాధిగ్రస్తులు, వారి కుటుంబసభ్యులకు శనివారం ప్రత్తిపాటి తన నివాసంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల్ని అందచేశారు. 32 మందికి రూ. 27.76లక్షల చెక్కులు, అత్యవసర వైద్యసేవల నిమిత్తం ఒకరికి 1.75లక్షల విలువైన ఎల్.ఓ.సీని ప్రత్తిపాటి స్వయంగా బాధితులకు అందించారు. చెక్కులు, ఎల్.వో.సీలు అందించిన అనంతరం ఆయన వారితో మాట్లాడి కుటుంబస్థితిగతుల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వం బటన్ నొక్కుడు ముసుగులో పేదల జీవితాల్ని కోలుకోలేని విధంగా దెబ్బతీసిందన్నారు. ఒకచేత్తో రూపాయి ఇచ్చి మరో చేత్తో వివిధ మార్గాల్లో 10 రూపాయలు లాక్కుందన్నారు. చెత్తపన్ను..ఇంటిపన్ను.కొళాయిపన్ను అంటూ ఇష్టానుసారం పన్నులేసి, నిత్యావసరాల ధరల పెంపు, కల్తీమద్యం అమ్మకాలతో పేద, మధ్యతరగతి వర్గాల రక్తం పీల్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం.ఆర్.ఎఫ్ పంపిణీని నిలిపివేసిన జగన్ ,అనారోగ్య సమస్యలతో బాధపడే లక్షలాది పేదలకు నాణ్యమైన కార్పొరేట్ వైద్యసేవలు అందకుండా, వారి ఉసురుపోసుకున్నాడని ప్రత్తిపాటి చెప్పారు. పేదల కష్టం.. వారి బాధలు తెలిసిన వ్యక్తి కాబట్టే, చంద్రబాబు అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీని పునరుద్ధరించారని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజలకిచ్చిన హామీల్లో ఏడాదిలోనే 70శాతానికిపైగా కూటమిప్రభుత్వం నెరవేర్చిందని, ప్రధానహామీలైన తల్లికి వందనం, అన్నదాతాసుఖీభవ ఈ నెలలోనే అమలుచేయడం చంద్రబాబు నిబద్ధతకు నిదర్శమని ప్రత్తిపాటి కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, నాయకులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, మద్దుమలా రవి, షేక్ అజారుద్దీన్. నాయకులు తదితలున్నారు.

# ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులైన సింగ్ సురేంద్ర ప్రసాద్కు ఆంధ్రప్రదేశ్ ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ, ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సన్మానం





**రాజమహేంద్రవరం, జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తూర్పుగోదావరి జిల్లా ప్రభుత్వ న్యాయవాదిగా సింగ్ సురేంద్ర ప్రసాద్ నియమించబడ్డారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యాలయంలో సింగ్ కు అభినందన సభ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది మద్రి బాబ్జి మాట్లాడుతూ దళిత న్యాయవాది అయిన సింగ్ సురేంద్ర ప్రసాద్కు పదవి రావడం వలన పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుతున్నామన్నారు. దళిత గిరిజనులకు మరియు పేద వర్గాలకు న్యాయం జరిగేటట్లు కృషి చేయవలసిందిగా కోరుతున్నామన్నారు. ప్రముఖ దళిత నాయకులు మరియు దళిత రత్న సంఘ ముఖ్యసలహాదారు కాశీ నవీన్ కుమార్ మాట్లాడుతూ సింగ్ సురేంద్ర ప్రసాద్ను ప్రభుత్వం న్యాయవాదిగా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్కు, రూరల్ ఎమ్మెల్యే బుచ్చియ్య చౌదరికి కృతజ్ఞతలు తెలియజేశారు. సింగ్కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కె అరుణ్ ప్రకాష్ మరియు మహిళా విభాగం నాయకులు చింత అనిత, లెక్చరర్ కే. ప్రశాంతి, అసోసియేషన్ న్యాయ సలహాదారు చింత అనిల్ బాబు, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు వాడా ఆశీర్వాదం జిల్లా కార్యదర్శి ప్రసాద్, జిల్లా జాయింట్ సెక్రెటరీ గంటా సుధారాణి, డాక్టర్ మానంద చంద్ర, ప్రముఖ దళిత నాయకులు కవులూరి వెంకట్రావు, రావాడ సూర్యనారాయణ, మోతా పండు, మదీనా సాహెబ్, ఓగూరి తెరిసా, న్యాయవాది రాచపల్లి ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

# రాజమండ్రిలో ఓ మైనర్ బాలికను స్థానిక ఈవీఎం ఎమ్మెల్యే అనుచరుడు లోబర్చుకుని మోసం చేశాడు





ఎనిమిదో నెలలో అమ్మాయికి సిజేరియన్ చేయించి బిడ్డను బయటకు తీశారు

**రాజమహేంద్రవరంటీ జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** సాక్షి కార్యాలయం పై దాడులు ఎమ్మెల్యేల ఆధ్వర్యంలోనే జరగటం దారుణం ప్రజాస్వామ్యంలో ఎంపీగా పని చేస్తున్న రేణుక సోదరులాంటి వ్యక్తి అత్యంత దారుణంగా మాట్లాడారు ఏపీ రాజధాని బెజవాడ వ్యభిచార కూపంలా మారిపోతుందని టీవీ ఫైవ్ లో చెప్పారు... ఎందుకు ఆ ఛానెల్ పై చర్యలు తీసుకోలేదు కృష్ణంరాజు ఆ రకంగా మాట్లాడటం తప్పే... మరి తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఉన్న చానల్స్ లో అనుచిత వ్యాఖ్యలు వస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు బతికున్న బిడ్డ ను చంపడానికి ఎవరికీ హక్కు ఉంది.... ఎందుకు పొట్టన పెట్టుకున్నారు. 40 రోజులు పాటు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగిన న్యాయం జరగలేదు ...కేసు నమోదు కాలేదు.... జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదు చేసిన తర్వాత పోలీసులు బాధితురాని సంప్రదించారు బాధితురాలు నా వద్దకు వచ్చిన తర్వాత వైఎస్ఆర్సిపి మహిళా విభాగం సహకారంతో పోలీస్ కేసు నమోదు చేయించాము . నిందితుడు టిడిపి ఎమ్మెల్యేకి చెందిన వ్యక్తి ....వారి ప్రచారంలో కూడా పాల్గొన్నాం... ఇంత జరుగుతున్నా ఈవీఎం ఎమ్మెల్యే ఎందుకు స్పందించడం లేదు...మీ నియోజకవర్గంలో మీ ఓటరు ఇబ్బంది పడుతుంటే స్పందించాల్సిన జ్ఞానం కూడా మీకు లేదా... మీపై కూడా ఆరోపణ వచ్చాయి. ఇలాంటిల అమ్మాయిలు రాజమండ్రిలో చాలామంది ఉంటారని టిడిపి నేతలు వ్యాఖ్యానించడం దారుణం ఇప్పుడు సంబంధం లేదని మాట్లాడుతున్నారు...ప్రస్తుతం ఈవిఎం ఎమ్మెల్యే పి ఏ ఒక రౌడీషీటర్... టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అతనిపై రౌడీ షీట్ తొలగించారు... రాజమండ్రి ప్రజలు నీకు ఓట్లు వేశారా లేదా అన్న విషయం దేవుడికే తెలియాలి దళిత బాలికకు ఎంత అన్యాయం జరిగితే మహిళ కమిషన్ ఎందుకు స్పందించలేదు ఈ వ్యవహారంపై చంద్రబాబు లోకేష్, పవన్ కళ్యాణ్ ఎందుకు స్పందించడం లేదు ఆడపిల్ల కు అన్యాయం జరిగితే తోలు తీస్తామన్న నాయకులు ఎక్కడికి వెళ్లిపోయారు... రోజుకొక ఇన్సిడెంట్ వెలుగులోకి వస్తుంది... వెలుగులోకి రాని సంఘటనలు ఎన్నున్నాయో...40 రోజులుగా బాధితురాలు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నా ఎందుకు కేసు కట్టలేదు... కలెక్టర్ ఆదేశించే వరకు డిఎస్పి కూడా ఇన్వాల్వ్ కాకపోవటం దారుణం... ఈ వ్యవహారం రాష్ట్ర డీజీపీని కలుస్తాం ఈ ప్రభుత్వం స్పందించి మోసం చేసిన వ్యక్తిని పట్టుకుని బాధితులానికి న్యాయం చేయాలి....బాధితురాలికి సత్యదేవ్ తో వివాహం చేయించాలి...

## కంపోస్టు యార్డును పరిశీలించిన అధికారుల బృందం...!





**చిలకలూరిపేట జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** స్థానిక పురపాలక సంఘ పరిధిలోని కంపోస్టు యార్డును శనివారం నాడు ఎస్.ఈ.దాసరి శ్రీనివాసరావు. ఆర్.డి. ఎస్ హరికృష్ణ,ఈ.ఈ వెంకటేశ్వర్లు. పబ్లిక్ హెల్త్ రవికుమార్. ఎండి. శ్రీనివాసరావు. (ప్రాంతీయ ఉప కార్యనిర్వాహక ఇంజనీరు) మరియు మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీహరి బాబు లు పరిశీలించారు. ఈ పరిశీలనలో యార్డు నిర్వహణ, వ్యర్థాల శుద్ధి ప్రక్రియ, పారిశుద్ధ్య పనులు తదితర అంశాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. యార్డులో జరుగుతున్న పనుల పురోగతిని, వాటి నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కంపోస్టు యార్డు మెరుగుదలకు అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చినట్లు తెలిసింది. పారిశుద్ధ్య నిర్వహణలో కంపోస్టు యార్డు కీలక పాత్ర పోషిస్తున్నందున, దాని పనితీరును మరింత సమర్ధవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈలు సానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## సుందరకోటలో ఫిల్టర్ వాటర్ ట్యాంకు నిర్మాణం





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల సుందరకోట గ్రామపంచాయతీ లో శనివారం నవనిర్మాణ సమితి నర్సీపట్నం వారిచే త్రాగునీరు సదుపాయం కొరకు విద్యుత్ సోలార్ అవసరం లేకుండా సహజంగా పారే నీరుని నిల వ చేయడానికి ఫిల్టర్ వాటర్ ట్యాంకులను తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎనుముల సతీష్ అనే చిన్న మరియు గ్రామ పెద్దలు గ్రామ నాయకులతో కలిసి ప్రారంభించడం జరిగింది . ఈ ఫిల్టర్ వాటర్ ట్యాంకులను బెంగళూరు వారి సహాయంతో సుందరకోట ఆసనగిరి తొరడ గ్రామాలలో త్రాగునీరుకి ఇబ్బంది పడకుండా ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని దీనిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సరుగుడు సర్పంచ్ గొల్లపల్లి గంగరాజు ఉపసర్పంచ్ బండి శివ గంగాధర సీనియర్ నాయకులు సుందరకోట తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు సిహెచ్ అభి పీస ప్రెసిడెంట్ జే జోగురాజు చిన్నబ్బాయి లావరాజు కాసుబాబు గ్రామ పెద్దలు నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

అఖండ భూమి

ఆదివారం 15-06-2025

# గోదావరి పుష్కరాలను విజయవంతం చేస్తాం

- ఛాంబర్ రౌండ్ టేబుల్ సమావేశంలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- పలు సూచనలు చేసిన అఖిలపక్ష నాయకులు, హాజరైన ప్రభుత్వ అధికారులు





**రాజమహేంద్రవరం జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** వచ్చే 2027 గోదావరి పుష్కరాలలో చిరు వ్యాపారాలకు నష్టం కలగకుండా అన్ని వర్గాల సహకారంతో సమగ్ర నగరాభివృద్ధికి కృషి చేస్తున్నామని సిటీ ఎమ్మెల్యే శ్రీనివాస్ అన్నారు. 2027 గోదావరి పుష్కరాలు నగర సమగ్ర అభివృద్ధి తీసుకోవాల్సిన చర్యలపై ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తవ్వా రాజా ఆధ్వర్యంలో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. మాజీ అధ్యక్షుడు దొండపాటి సత్యం బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే శ్రీనివాసు మాట్లాడుతూ, చిరు వ్యాపారుల కోసం ఎంపిక చేసిన ప్రాంతంలో ట్రాఫిక్కి ఇబ్బంది లేకుండా సామూహిక వ్యాపారం చేసుకోవాలని కోరుతామన్నారు. చారిత్రాత్మక, సాంస్కృతిక, సంప్రదాయాలు కలిగిన నగరంలో గోదావరిలో ఎక్కడ స్నానం చేసిన పుణ్యమేనని దీన్నీ భక్తులకు విస్తృత ప్రచారం చేయాలన్నారు. నగరంలో 25 ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేశామని, సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తానన్నారు. పాత నగరాన్ని వదిలేస్తామన్నారు. ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేస్తున్నామని, ప్రజలు కూడా సహకరించాలని , డీ షిల్టేషన్ చేయిస్తున్నామన్నారు. నవంబర్ లో 50 ఎం ఎల్ డి వాటర్ ప్లాంట్ ప్రారంభమ వుతుందన్నారు. వచ్చే పుష్కరాల్లో భక్తుల రద్దీ నీ తగ్గించడానికి పుష్కర నగర్లు ఏర్పాటు చేస్తున్నామని, భక్తులకు భోజనాలు, మరుగు దొడ్లు మౌలిక వసతులు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రవాణాకు సంబంధించి బస్సు, ట్రైన్స్ వివరాలు, ఏ ఘాట్లో ఎంత మంది భక్తులు ఉన్నారు, ఏ ఘాట్లు ఖాళీగా ఉన్నాయని తదితర వివరాలు, ట్రాఫిక్ పూర్తి స్థాయిలో కంట్రోల్... డ్రోన్స్ సమీకృత సమాచార వ్యవస్థ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అమృత్ 2.%శీ% లో వచ్చిన రూ. 200 కోట్లలోని 90 కోట్లతో మరుగు దొడ్ల కోసం ప్రత్యేక డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామన్నారు. జాతీయ స్థాయి క్రికెట్ మ్యాచ్ లు జరిగేలా స్టేడియం నిర్మాణం, స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు కు కృషి చేస్తున్నామని, గోదావరి పుష్కరాలకు స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకుంటామనీ, కలిసి కట్టుగా పుష్కరాలను విజయవంతం చేద్దామన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ గోదావరి పుష్కరాలకు చిన్న వ్యాపారులను దెబ్బతీయవద్దనీ, డీసిల్టేషన్ ముందుగానే చేయాలన్నారు.పాత నగరం ఆనవాళ్లను పాడు చేయవద్దనీ, నగరంలోని మూడు మేజర్ పాత డ్రైనేజీలను ఎస్ టీ పి ప్లాంట్ కు అనుసందించాలన్నారు. వైసిపి నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ గత పుష్కరాల్లో జరిగిన తప్పిదాలను పునరావృతం కాకుండా 2027 పుష్కరాలకు భక్తుల క్రమబద్ధీకరించి యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాజకీయాలకు అతీతంగా పుష్కరాలు జరగాలనీ, ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బిజెపి నాయకుడు కంటిపూడి సర్వారాయుడు మాట్లాడుతూ పవిత్ర గోదావరి పుష్కరాలకు స్నానాలకు భక్తులకు అన్ని రేవులకు మార్గాలను సూచించే బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. బిజెపి నాయకుడు కురగంటి సతీష్ మాట్లాడుతూ నగరంతో పరిపాలన అవగాహన కలిగిన అధికారులను బదిలీ చేయకుండా పుష్కరాలు వరకు వారిని సేవలు వినియోగించుకున్న బదిలీ చేయకూడదన్నారు. తెలుగు రాని పోలీసులను పుష్కర ఘాట్ల వద్ద ఏర్పాటు చేయవద్దని, గోదావరి గట్టు వెంబడి మద్యం షాపులను తొలగించాలన్నారు. ఆర్డీవో కృష్ణ నాయక్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలను అన్ని వర్గాల ప్రజలతో, అన్ని రాజకీయ పార్టీల సహకారంతో, సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు వెళ్తామన్నారు. ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, అధికారులతో సమన్వయం చేసుకుంటామని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కేతన్ గర్గ్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో దశల వారీగా మౌలిక వసతుల ను అభివృద్ధి చేస్తున్నామన్నారు.శానిటేషన్ పరంగా ఇబ్బందులు లేకుండా శాశ్వత ముంపు నివారణ చర్యలు చేపట్టామన్నారు. భక్తులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేస్తామనీ, నగరంలో ముఖ్యమైన ఘాట్లలో ఇన్ అండ్ ఔట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. 2003, 2015 పుష్కరాలను సమీక్ష చేసుకుని 20 27 పుష్కరాలను చేపడతామన్నారు. జిల్లా ఏ ఎస్పీ సుబ్బరాజు మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తుల రద్దీ నియంత్రణకు స్వచ్ఛంద సేవకులుగా మాజీ సైనికులు, పోలీసులను వినియోగిస్తే బాగుంటుందన్నారు .ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ఇ తిలక్ మాట్లాడుతూ అన్ని ప్రధాన ఘాట్లలో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్స్ ఉంటాయని ఉంటాయన్నారు. రుడా మాజీ చైర్పర్సన్ షర్మిల రెడ్డి మాట్లాడుతూ, మల్టీ లెవెల్ వాహనాలు పార్కింగ్ ఏర్పాట్లను చేపట్టాలని చిన్న వ్యాపారుల జోలికి వెళ్ళవద్దన్నారు. పుష్కరాలకు వచ్చే వాహనాలను నగరానికి బయటే పార్కింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలనీ కోరారు. ఛాంబర్ అధ్యక్షుడు తవ్వా రాజా మాట్లాడుతూ 12 ఏళ్లకు ఒకసారి వచ్చే పుష్కరాలకు వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారులను నష్టం కలగకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలన్నారు. గుండు వారి వీధి, వంకాయల వారి వీధుల్లో విద్యుత్ ప్రమాదకరంగా ఉన్నాయని, భూగర్భ విద్యుత్తు కేబుల్స్ వెయ్యాలని కోరారు. మెయిన్ రోడ్డుకు అనుసంధానంగా వున్న రోడ్లు అభివృద్ధి చేయాలన్నారు. సిపిఐ జిల్లా నాయకుడు టి మధు మాట్లాడుతూ నగరంలో ముఖ్యంగా పుష్కరాలు సమయంలో శానిటేషన్ మీద దృష్టి పెట్టాలన్నారు. గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులను క్రమ బద్ధీకరించడానికి గోదావరి రైల్వే స్టేషన్ లో రైళ్లు ఆపాలని, శివారు ప్రాంతంలో ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ కొత్తగా నిర్మించాడానికి ఆలోచన చేయాలన్నారు. రాజమండ్రి చరిత్ర తెలిసేలా కళా, సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలన్నారు. సీనియర్ పాత్రికేయుడు వి.వి కృష్ణ కుమార్ మాట్లాడుతూ అందరి ప్రజలు, అన్ని సంస్థలతో సమన్వయం చేసుకుని నగరాన్ని అభివృద్ధి చేయాలన్నారు. దేశంలో కాశి తరువాత రాజమండ్రి పవిత్ర పుణ్యక్షేత్రమని, ముందుగా గోదావరి నది పరిశుభ్రంగా ప్రక్షాళన కావాలన్నారు. పుష్కరాల రేవులో స్నానం చేస్తేనే పుణ్యం వస్తుందన్న ప్రచారం వద్దన్నారు. రోడ్లు వెడల్పు చేయాల్సిన పనిలేకుండా రోడ్ల పై వాహనాలు పెట్టకుండా నియంత్రణ చేస్తే ట్రాఫిక్ సమస్య ఉండదనీ ఆ దిశగా ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ నాయకుడు అసదుల్లా అహ్మద్ మాట్లాడుతూ, గోదావరి నదిని చూడడం కాదనీ , నది తీరం సౌందర్యాన్ని అస్వదించేలా పుష్కరాలు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్లాస్టిక్ వాడకం తగ్గేలా చూడాలనీ, ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలన్నారు. సిపిఎం జిల్లా నాయకులు టి అరుణ్ మాట్లాడుతూ, చిన్న వ్యాపారులను ఇబ్బంది పెట్ట వద్దన్నారు. గోదావరి నది కాలుష్యాన్ని తొలగించాలని, అవసరమైన చోట్ల పైపు లైన్లు మార్చాలనీ నగర ప్రజానీకానికి పరిశుభ్రమైన మంచి నీరు అందించాలన్నారు. నందెపు శ్రీనివాస్ మాట్లాడుతూ నగరవ్యాప్తంగా అన్ని చోట్ల భారీ ఎత్తున మొక్కలు నాటాలనీ నగరంలో పచ్చదనాన్ని, సుందరీకరణ న్ని చూడగలుగుతామన్నారు. ఈ సమావేశంలో వై శ్రీను, జామి సత్యనారాయణ, కాశి నవీన్ కుమార్, నల్లం శ్రీను, వర్రే శ్రీనివాస్, కోళ్ల బాబు, టికె విశ్వేశ్వర రెడ్డి, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, అశోక్ కుమార్ జైన్, పొలసానపల్లి హనుమంతరావు, కొల్లేపల్లి శేషయ్య, ఆకుల శ్రీనివాస్, క్షత్రియ బాలసుబ్రమణ్యం తదితరులు మాట్లాడారు.

# తల్లికి వందనంపై బులుగు విషం



## మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

**మడకశిర, జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శనివారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మడకశిర శాసనసభ్యులు, టీటీడీ బోర్డు మెంబర్ ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ..ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం కార్యక్రమం కింద రూ.15 వేలు ఇస్తుంటే వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తూ విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తున్నారన్నరురు. రూ.2 వేలు లోకేష్ జేబుల్లోకి పోయాయంటూ వైసీపీ నేతలు దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.వైసీపీ పాలనలో రూ.13 వేలు ఇచ్చారు. అంటే రూ.2 వేలు జగన్ జేబుల్లోకి పోయాయా? తాడేపల్లి ప్యాలెస్కు చేరాయా? అంటూ ప్రశ్నించారు. జగన్ పాలనలో 42 లక్షల మందికి మాత్రమే అమ్మ ఒడి ఇస్తే కూటమి ప్రభుత్వం తల్లికి వందనం కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తుందన్నారు. కుటుంబంలో ఒక్కరికే అనే షరతు పెట్టి పేద, మధ్య తరగతి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను జగన్ మోహన్ రెడ్డి మానసికంగా వేధింపులకు గురి చేసిన విషయం వాస్తవం కాదా? అన్నారు."కేజి నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తాను.. ఎంతవరకు చదవుకుంటే అంతవరకు చదివిస్తాను.. మేనమామగా చెబుతున్నాను" అని మాటలు చెప్పి బడుగు బలహీన, మైనార్టీ వర్గాలకు చందిన 12 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ ను నాశనం చేసింది మీరు కాదా? అని ప్రశ్నించారు.2019 ఎన్నికల ప్రచారంలో "మీ ఇంట్లో ఇద్దరు పిల్లల్ని బడికి పంపండి ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున ఇస్తాము" అంటూ భారతి రెడ్డి ప్రచారం చేయలేదా? అధికారంలోకి వచ్చాక ప్రతి కుటుంబంలో ఒక్క విద్యార్థికే రూ.13వేలు ఇస్తామంటూ నాలుక మడతబెట్టింది నువ్వు కాదా జగన్ రెడ్డి?అన్నారు.పారదర్శకతకు పెద్దపీట వేస్తూ అర్హత ఉన్న ప్రతి విద్యార్థికీ లబ్ది చేకూరుస్తుంటే బెంగళూరులో కూర్చొని జగన్ రెడ్డి విష ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రతి విద్యార్థి చదువుకునేందుకు దోహదపడే విధంగా నేరుగా వారి తల్లి సంరక్షకుని ఖాతాలో డబ్బులు వేస్తుంటే స్వాగతించకుండా తప్పుడు ప్రచారాలు చేయడం జగన్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు.వైసీపీ హయాంలో ఈ పథకం కోసం కేవలం రూ.5 వేల కోట్లు ఖర్చు పెడితే.. కూటమి ప్రభుత్వం రూ.10 వేల కోట్లు మేరా ఖర్చు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందన్నారు. రూ.2 వేలు లోకేష్ బాబు కొట్టేశారంటూ వైసీపీ చేస్తున్న దుష్ప్రచారంపై జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు పెట్టే చిక్కీలు, కోడుగుడ్లు, కందిపప్పులో కూడా కమిషన్లు తీసుకున్న నీచ చరిత్ర మీది కదా అని ప్రశ్నించారు.గత ప్రభుత్వంలో అమ్మ ఒడి నిధులు ఎప్పుడు పడతాయా అని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వేచి చూసేవారు.నేడు పాఠశాలలు ప్రారంభమైన రోజునే విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నగదు జమయ్యాయంటే విద్యార్థులపట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతోంది.విద్యార్థులు, వారు తల్లిదండ్రులు సంతోషంగా ఉంటే జగన్ రెడ్డి %ఱ% కో మాత్రం కలల్లో నిప్పులు పోసుకుంటున్నారన్నారు. అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులకు తల్లికి వందనం మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన సాయి సహస్ర



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామానికి చెందిన కుమ్మరి శ్రీలత నాగరాజు దంపతుల కుమార్తె కుమ్మరి సాయి సహస్ర గురువారం వరల్డ్ గిన్నిస్ రికార్డ్ సర్టిఫికెట్ సొంతం చేసుకుంది . కుటుంబీకులు తెలిపిన వివరాలు.. హైదరాబాద్ గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియం వేదికలో డిసెంబర్ 24-2023 భారత్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నాట్యంలో జనుత శబ్దం అంశంపై ఒకేసారి 3782 మంది కళాకారులకు లయబద్ధకంగా కూచిపూడి నాట్యాన్ని ప్రదర్శించి ఏడు నిమిషాల పాటు లాయబద్ధకంగా కూచిపూడి నాట్యాన్ని ప్రదర్శించి గిన్నిస్ బుక్ లో చోటు దక్కించుకుంది. 2020 ఫిబ్రవరి 2న చెన్నైలోని త్యాగరాయ చారిట్రబుల్ ఆధ్వర్యంలో 1183 మంది కళాకారులతో నిర్వహించిన ప్రదర్శన రికార్డును వీరు ఆరోజు బద్దలు కొట్టారు. దీంతో ఆనాడు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ పర్యవేక్షకుడు రుషనాద్ రికార్డును ప్రకటించారు. శుక్రవారం హైదరాబాద్ నగరంలోని అవ్యాయి బాంక్వెట్స్ హాలులో కళాకారులకు గిన్నిస్ రికార్డ్ సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమంలో కూచిపూడి మాస్టర్ కారుణ్య కత్యాయన్ గీత, గరేత్ వ్యైవిస్ ఓవెన్ బ్రిటిష్ డిప్యూటీ హై కమీషనర్, ఆరెకపూడి గాంధీ శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, కోల ప్రసాద్ దళిత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్, హైపర్ ఆది జబర్దస్త్ యాక్టర్ తదితరులు పాల్గొన్నారు. మండల అమ్మాయి గిన్నిస్ రికార్డ్ సర్టిఫికెట్ సాధించడంలో తన వంతు పాత్రను పోషించినందున మండల వాసులు అభినందనలు తెలియజేశారు.

# భీంగల్ పోలీస్ వారి అవగాహన సదస్సు







**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** నాడు భీంగల్ పోలీసు వారి ఆధ్వర్యంలో భీంగల్ పట్టణం నందు బస్ స్టాండ్ దగ్గర భీమ్గల్ ఎస్సై మహేష్ మాట్లాడుతూ యువకుల్ని గంజాయి, డ్రగ్స్ సేవించడం, కల్తీకల్లు, త్రాగటం వలన వచ్చే అనారోగ్య సమస్యలు దుష్పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కలిగించినరు. గంజాయి వాడకం వల్ల వచ్చే కొన్ని దుష్ప్రభావాలు మానసిక స్థితి దెబ్బతినడం, మతిస్థిమితం కోలి పోవడం, చదువుపై ఆసక్తి తగ్గిపోవడం, కుటుంబ సంబంధాలు చెడిపోవడం, నేర కార్యకలాపాల్లో జారిపోవడం, వంటి వాటి గురించి ప్రజలకు అవగాహన కలిగించినరు. యువత మత్తు పదార్థాల జోలికి వెళ్ళి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపినరు. తల్లిదండ్రులు పిల్లలని నిగా ఉంచాలని చిన్న పిల్లలకు బైక్లు లైసెన్స్ లేనప్పుడు ఇవ్వద్దని భీంగల్ ఎస్సై చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమం నందు డాక్టర్ అజయ్ పవర్ గారు, భీంగల్ ఎస్.ఐ జి. మహేష్ మరియు ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు భీంగల్ ఎస్సై డ్రగ్స్ విషయంలో. ఎవరైనా అమ్మకాలకు పాలు పడితే తెలియపరచాలని చెప్పడం జరిగింది ఎవరైనా కల్తీ కళ్ళు అమ్మిన, గంజాయి అమ్మిన, కొనుగోలు చేసిన వెంటనే 1908 నెంబర్ కి డయల్ చేయాలి, వారి వివరాలు గోప్యంగా ఉంచబడును

# యోగా ప్రాధాన్యత చాటుదాం

- జ్ఞాన భారతి కార్యదర్శి జోహార్ ఖాన్
- పాఠశాలలో యోగాంధ్ర
- పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు






**ఇచ్ఛాపురం, జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచానికి భారత్ అందించిన వరం యోగ అని జ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కార్యదర్శి, ముఖ్య కార్యనిర్వాహణాధికారి జోహార్ ఖాన్ పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో శనివారం విద్యాశాఖ ఆదేశాల మేరకు యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులతో సామూహిక యోగాభ్యాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యాయామ ఉపాధ్యాయులు వారితో పలు ప్రాణాయామ ప్రక్రియలు, పలు యోగాసనాలు అభ్యసన చేయించారు..ఈ సందర్భంగా జోహార్ ఖాన్ మాట్లాడుతూ... .... ఈనెల 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహించే కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ హాజరు కావడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గత నెల నుండి యోగాంధ్ర కార్యక్రమాలను ఎంతో విజయవంతంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. యోగా అభ్యసన ద్వారా మానసిక, శారీరిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. యోగ ప్రపంచానికి భారతదేశం అందించిన వరమని చెప్పారు. పాఠశాల విద్యలో యోగాభ్యసన ఒక భాగంగా చేయబోతున్నామని, ఉపాధ్యాయులందరూ అందుకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలని సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాలైన ఇతివృత్తాలపై పోటీలను నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక ట్రస్టీ వజ్రపు రమణమూర్తి,పాఠశాల ప్రిన్సిపాల్ ఐ బి పి, ప్రధానోపాధ్యాయురాలు రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్ , వ్యాయామ ఉపాధ్యాయులు కైలాస్ కుమార్ పండా, డి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జె సి ఐ ' రక్తదాన శిబిరం విజయవంతం

- 52 మంది రక్తదానం
- ప్రపంచ రక్త దాతల దినోత్సవం






**ఇచ్చాపురం, జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** ఇచ్ఛాపురం జెసిఐ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైంది. శుక్రవారం ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో శ్రీకాకుళం రిమ్స్ తో కలిసి జే సి ఐ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. 52 మంది యువతి యువకులు ఎంత ఉత్సాహంగా ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. 191 సార్లు రక్తదానం చేసిన బొడ్డేపల్లి శ్రీనివాస్ ను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. రక్తదానం చేసిన వారికి ప్రత్యేక ప్రశంసా పత్రాలను అందించారు. రక్తదానం చేసిన వారిని ఇచ్చాపురం జెసిఐ క్లబ్ అధ్యక్షుడు కాళ్ల జయదేవ్ యాదవ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ మోహన్ వెంకటేష్, ప్రాజెక్ట్ చైర్మన్ డాక్టర్ వెచ్చా సంతోష్, జోన్ ఆఫీసర్ తంగుడు షణ్ముఖరావు, సంతోష్ సాహు, డాక్టర్ మట్ట శ్రీనివాసరావు, ఢిల్లేశ్వరరావ్, వెచ్చ వాసవి, వెచ్చా రాము, రాజ్ కమల్ తదితరులు పాల్గొన్నారు.

# అంధులకు స్మార్ట్ ఫోన్లు వితరణ



**తుని. జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** స్థానిక తుని మున్సిపల్ ప్రైమరీ పాఠశాల యందు ఈ రోజు వివిధ జిల్లాల నుంచి వచ్చిన అంధులైన బాల బాలికలకు సుమారు ఇరవై వేల రూపాయలు విలువ చేసే స్మార్ట్ ఫోన్లను ఏక్ కథం ఔర్ పౌండేషన్ మరియు ఇండియన్ ఆయిల్ వారు కలిపి అందించారు ఈ సందర్భంగా పిల్లలకు, తల్లి దండ్రులకు వాటిని ఉపయోగించే తీరు పట్ల తర్ఫీదు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ న్యాయవాది మరియు తుని న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ప్రగడ చక్రరావు గారు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ చూపు లేని చిన్నారులు ఇంటి వద్దనే ఉండి పోకుండా ఉన్నత చదువులు చదివించడం లో ఈ ఏక్ కథం ఔర్ పౌండేషన్ ఒక వారధి గా ఉపయోగ పడుతుందని ఆయన అన్నారు. అంతే కాకుండా ఈ సంస్థ యొక్క సేవలను విద్యార్థులు ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఏక్ కథం ఔర్ పౌండేషన్ దక్షణాది రాష్ట్రాల కో ఆర్డినేటర్ ఎం. శ్రీను మాట్లాడుతూ ఈ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని ఆధునిక సమాజం లో అందరి పిల్లలతో సమానం గా పోటీ పడి ఎదగాలని ఆయన అన్నారు. అంతే కాకుండా ఈ బాలలను వారి కాళ్ల మీద వారు నిలబడి ఈ సమాజం లో స్వతంత్రం గా జీవించేందుకు సహాయపడటం ఈ పిల్లలకు చేసిన సేవలు దేవుని సేవతో సమానమని కొనియాడారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కో ఆర్డినేటర్ సాయి రామ్, చంద్ర కిరణ్, సాయి అచ్యుత్, పిల్లలు, తల్లి దండ్రులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సంకటహర చతుర్థి పూజలు



**ఆలమూరు,జూన్ 14(అఖండ భూమి న్యూస్):** జేష్ఠ సంకటహర చతుర్థి సందర్భంగా శనివారం మండల వ్యాప్తంగా గణేష్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలమూరు మండలం పెదపళ్ళ బాల గణపతి ఆలయం, చింతలూరు లక్ష్మీ గణపతి ఆలయాల్లో ప్రాతఃకాలంలో అభిషేకం,అర్చన, గరిక పూజలు నిర్వహించారు. చింతలూరు లక్ష్మీ గణపతి ఆలయంలో సంకటహర గణేష హెూమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# యోగా సాధనతోనే సంపూర్ణ ఆరోగ్యం



**రొళ్ల, జూన్14(అఖండ భూమి న్యూస్):**యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని రొళ్ల తాసిల్దార్ షేక్షావలి ఎంపీడీవో నాగేశ్వర రావు శాస్త్రి అన్నారు. శనివారం మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల వారంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధునిక జీవన శైలితో ప్రస్తుతం ప్రజలు అనేక మానసిక, శారీరక రుగ్మతలకు గురవుతున్నా రన్నారు. యోగ, ధ్యానం సాధన చేయడం ద్వారా వీటిని దూరం చేయొచ్చన్నారు. ఈనెల 21వ తేదీ వరకు యోగపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రోజూ ఒక గంట సాధన చేయడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందన్నారు.ఈ శిక్షణలో స్థానిక టిడిపి నాయకులతో కలిసి100 మంది వరకు పాల్గొని సాధన చేశారు. ఇద్దరికీ ముందు మడకశిర మార్కెట్ చైర్మన్ గురుమూర్తి, రాష్ట్ర కన్వీనర్ పాండురంగప్ప, మండల కన్వీనర్ దాసిరెడ్డి, కార్యదర్శి ఈరన్న, తదితర టిడిపి నేతలు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వర్షా కాలంలో నోరూరుంచే మొక్క రెసిపీస్.. ఇలా ట్రై చేయండి!







వర్షాకాలం మొదలైదంటే చాలు వాతావరణంలో మార్పులతో పాటు మన ఆలోచనల్లో కూడా మార్పులు వస్తాయి. వర్షాలు పడిన వెంటనే వేడి వేడిగా, కారంకారంగా ఏదైనా తినాలి అని మనసు లాగేస్తుంది. ముఖ్యంగా వేడిగా బజ్జీలు కనిస్తే మనసు అస్సలు ఆగదు. చటుక్కున నోట్లో వేసుకోవాలనిపిస్తుంది. కానీ అలాంటి ఆయిలీ ఫుడ్ తినడం వల్ల కొన్ని అనారోగ్య సమస్యలు రావచ్చు. కాబట్టి ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా, వర్షం కాలంలో నోటి రుచిగా ఉండే మొక్కజొన్నలు, వాటి నుండి రుచికరమైన, ఆరోగ్యకరమైన వంటకాలను ఎలా తయారు చేసుకోవచ్చో తెలుసుకుందా పదండి. వర్షా కాలంలో లభించే మొక్క జొన్నలు మన ఆరోగ్యానికి ఎంతో ఫోషకాలను అందించడంతో పాటు నోటికి మంచి రుచిని కూడా అందిస్తాయి. అయితే, ఈ మొక్కజొన్నతో మీరు అనేక రకాల రుచికరమైన వంటకాలను తయారు చేసుకోవచ్చు. ఇందుకు కోసం వాటికి కొన్ని రుచికరమైన మసాలా దినుసులు ఉంటే చాలు. మొక్కజొన్నతో రుచికరమైన వంటకం తయారు చేసుకోవచ్చు. వర్షా కాలంలో లభించే మొక్క జొన్నలు మన ఆరోగ్యానికి ఎంతో ఫోషకాలను అందించడంతో పాటు నోటికి మంచి రుచిని కూడా అందిస్తాయి. అయితే, ఈ మొక్కజొన్నతో మీరు అనేక రకాల రుచికరమైన వంటకాలను తయారు చేసుకోవచ్చు. ఇందుకు కోసం వాటికి కొన్ని రుచికరమైన మసాలా దినుసులు ఉంటే చాలు. మొక్కజొన్నతో రుచికరమైన వంటకం తయారు చేసుకోవచ్చు.

ఫస్ట్‌గా రోస్టెడ్ కార్న్ దీన్ని చాలా ఈజీగా తయారు చేసుకోవచ్చు. దీని టేస్ట్ కూడా అదిరిపోతుంది. దీన్ని తయారు చేసుకునేందుకు. మొటగా మీరు ఒక మొక్కజొన్నను తీసుకొని గ్యాస్ మీద తక్కువ మంట మీద వేయించాలి. తరువాత ఒక నిమ్మకాయ తీసుకొని, దానిలో నల్ల ఉప్పు వేసి, మొక్కజొన్న మీద రుద్దు ఆ తర్వాత దాన్ని ఒక ప్లేట్‌లోకి తీసుకొని తింటే చాలా రుచికరంగా ఉంటుంది. ఫస్ట్‌గా రోస్టెడ్ కార్న్ దీన్ని చాలా ఈజీగా తయారు చేసుకోవచ్చు. దీని టేస్ట్ కూడా అదిరిపోతుంది. దీన్ని తయారు చేసుకునేందుకు. మొటగా మీరు ఒక మొక్కజొన్నను తీసుకొని గ్యాస్ మీద తక్కువ మంట మీద వేయించాలి. తరువాత ఒక నిమ్మకాయ తీసుకొని, దానిలో నల్ల ఉప్పు వేసి, మొక్కజొన్న మీద రుద్దు ఆ తర్వాత దాన్ని ఒక ప్లేట్‌లోకి తీసుకొని తింటే చాలా రుచికరంగా ఉంటుంది.

మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం మొక్కజొన్న చాట్. ఇది ఒక ఆరోగ్యకరమైన ఎంపిక. దీన్ని తయారు చేయడానికి, మొదట ఒక పాత్రలో నీటిని మరిగించి, ఆపై మొక్కజొన్న గింజలను ముక్కలుగా కట్‌చేసి వాటిని 10 నిమిషాలు ఉడకబెట్టండి. ఆ తర్వాత దానిని ఒక ప్లేట్‌లో తీసి ఉల్లిపాయ, టమోటా, పచ్చిమిర్చి, ఉప్పు, చాట్ మసాలా జోడించండి. ప్లేట్‌లోకి సర్వ్ చేసుకొని తింటే నోటికి ఎంతో రుచిగా ఉంటుంది. మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం మొక్కజొన్న చాట్. ఇది ఒక ఆరోగ్యకరమైన ఎంపిక. దీన్ని తయారు చేయడానికి, మొదట ఒక పాత్రలో నీటిని మరిగించి, ఆపై మొక్కజొన్న గింజలను ముక్కలుగా కట్‌చేసి వాటిని 10 నిమిషాలు ఉడకబెట్టండి. ఆ తర్వాత దానిని ఒక ప్లేట్‌లో తీసి ఉల్లిపాయ, టమోటా, పచ్చిమిర్చి, ఉప్పు, చాట్ మసాలా జోడించండి. ప్లేట్‌లోకి సర్వ్ చేసుకొని తింటే నోటికి ఎంతో రుచిగా ఉంటుంది.

మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం గ్రిల్డ్ కార్న్. దీన్ని తయారు చేయడానికి, మొక్కజొన్న కాబ్స్ తీసుకొని వాటి తొక్క తీయండి. తరువాత గ్రిల్ ను తక్కువ మంట మీద వేడి చేయండి. తరువాత మొక్కజొన్న కాబ్స్ ను గ్రిల్ మీద ఉంచి, వాటిని మధ్యలో తిప్పుతూ కనీసం 10 నుండి 15 నిమిషాలు ఉడికించాలి. దాని తర్వాత దానిపై వెన్న రాసి, పైన ఉప్పు, చాట్ మసాలా వేయండి. ఇది కూడా చాలా రుచిగా ఉంటుంది. మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం గ్రిల్డ్ కార్న్. దీన్ని తయారు చేయడానికి, మొక్కజొన్న కాబ్స్ తీసుకొని వాటి తొక్క తీయండి. తరువాత గ్రిల్ ను తక్కువ మంట మీద వేడి చేయండి. తరువాత మొక్కజొన్న కాబ్స్ ను గ్రిల్ మీద ఉంచి, వాటిని మధ్యలో తిప్పుతూ కనీసం 10 నుండి 15 నిమిషాలు ఉడికించాలి. దాని తర్వాత దానిపై వెన్న రాసి, పైన ఉప్పు, చాట్ మసాలా వేయండి. ఇది కూడా చాలా రుచిగా ఉంటుంది.

ఈ రోజుల్లో పిల్లలు ప్రతి వంటకంలోనూ జున్ను ఇష్టపడతారు. కాబట్టి మీరు మొక్కజొన్నకు కొత్త వెర్షన్ కూడా ఇవ్వవచ్చు. ముందుగా దానిని నీటిలో మరిగించండి. తరువాత దానికి జున్ను వేసి కొంత సమయం కాల్చండి. మీకు కావాలంటే, మీకు ఇష్టమైన కూరగాయలను కూడా అందులో చేర్చవచ్చు. ఈ రోజుల్లో పిల్లలు ప్రతి వంటకంలోనూ జున్ను ఇష్టపడతారు. కాబట్టి మీరు మొక్కజొన్నకు కొత్త వెర్షన్ కూడా ఇవ్వవచ్చు. ముందుగా దానిని నీటిలో మరిగించండి. తరువాత దానికి జున్ను వేసి కొంత సమయం కాల్చండి. మీకు కావాలంటే, మీకు ఇష్టమైన కూరగాయలను కూడా అందులో చేర్చవచ్చు.

తందూరి మొక్కజొన్న కూడా ఎంతో రుచిగా ఉంటుంది. దీన్ని ఎలా తయారు చేసుకోవాలంటే. ఫస్ట్ మొక్కజొన్న తొక్క తీసి పక్కన పెట్టుకోండి. తరువాత ఒక పాత్రలో నీరు మరిగించి, ఆ తరువాత మొక్కజొన్నను 5 నిమిషాలు ఉంచి, తక్కువ మంట మీద మరిగించండి. తందూరి మసాలా చేయడానికి, పెరుగులో ఉప్పు, ఎర్ర కారం, చాట్ మసాలా నల్ల ఉప్పు కలిపి బాగా కలపండి. తరువాత ఈ మిశ్రమాన్ని బ్రష్ సహాయంతో అప్లై చేయండి. చిన్న స్టౌపై కాల్చుకొండి. తందూరి మొక్కజొన్న కూడా ఎంతో రుచిగా ఉంటుంది. దీన్ని ఎలా తయారు చేసుకోవాలంటే. ఫస్ట్ మొక్కజొన్న తొక్క తీసి పక్కన పెట్టుకోండి. తరువాత ఒక పాత్రలో నీరు మరిగించి, ఆ తరువాత మొక్కజొన్నను 5 నిమిషాలు ఉంచి, తక్కువ మంట మీద మరిగించండి. తందూరి మసాలా చేయడానికి, పెరుగులో ఉప్పు, ఎర్ర కారం, చాట్ మసాలా నల్ల ఉప్పు కలిపి బాగా కలపండి. తరువాత ఈ మిశ్రమాన్ని బ్రష్ సహాయంతో అప్లై చేయండి. చిన్న స్టౌపై కాల్చుకొండి.

### నేడు ప్రపంచ రక్తదాతల దినోత్సవం.. చరిత్ర, ప్రాముఖ్యత,

# ఈ ఏడాది రక్తదాతల దినోత్సవం థీమ్ ఏమిటంటే..



రక్తదానం చేయండి.. ప్రాణదాత కండి ఈ నినాదం గురించి అందరికీ తెలిసిందే. రక్తదానాన్ని గొప్ప దానంగా భావిస్తారు. ఒక యూనిట్ రక్తంముగ్గురు జీవితాలను కాపాడుతుంది. ఇలా రక్తం దానం చేయడం వలన ప్రాణం కాపాడడమే కాదు.. ఆరోగ్యానికి కూడా లాభం. అత్యవసర పరిస్థితుల్లో సరైన సమయంలో రక్తం అందుబాటులో లేకపోతే.. అది రోగి జీవితానికి ప్రాణాంతకం కావచ్చు. ప్రతి సంవత్సరం జూన్ 14వ తేదీ ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ప్రస్తుతం అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్ప దానంగా పరిగణించబడుతుంది. శరీరంలో తగినంత రక్తం లేకపోవడం ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు.. సరైన సమయంలో రక్తం బాధితునికి అందుబాటులో లేకపోతే.. అప్పుడు రోగి జీవితం ప్రమాదంలో పడవచ్చు. అయితే రక్తదానం ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 14న జరుపుకుంటారు. ఈ రోజు ప్రధాన లక్ష్యం.. ప్రజలలో రక్తదానం గురించి అవగాహన కల్పించడం. కనుక ఈ రోజు ప్రపంచ రక్తదాతల దినోత్సవానికి సంబంధించిన కొన్ని విషయాల గురించి తెలుసుకుందాం. ప్రపంచ రక్తదాతల దినోత్సవం చరిత్ర ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని తొలిసారిగా 2004లో జరుపుకున్నారు. 2005లో 58వ ప్రపంచ ఆరోగ్య సభ దీనిని వార్షిక ప్రపంచ కార్యక్రమంగా ప్రకటించింది. అప్పటి నుంచి రక్తదాతల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 14న జరుపుకుంటున్నారు. జూన్ 14 జీవశాస్త్రవేత్త, వైద్యుడు అయిన కార్ల్ ల్యాండ్‌స్టైనర్ పుట్టినరోజు కూడా. ఆయనను ఆధునిక రక్త మార్పిడి స్థాపకుడు అని పిలుస్తారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం 2025 థీమ్ ప్రతి సంవత్సరం ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ఒక ప్రత్యేక ఇతివృత్తంతో జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది అంటే 2025 సంవత్సరానికి ఇతివృత్తం "రక్తం ఇవ్వండి, ఆశను ఇవ్వండి: కలిసి మనం అందరం ప్రాణాలను కాపాడుకుందాం". ఈ సంవత్సరం ఇతివృత్తం రక్తదానం ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది.

**జగన్నాథునికి వేప పొడిని నైవేద్యంగా ఎందుకు సమర్పిస్తారో తెలుసా..**

ప్రపంచ రక్తదాతల దినోత్సవం ప్రాముఖ్యత రక్తదానానికి చాలా ప్రాముఖ్యత ఉంది. జూన్ 14 రక్తదాతలను గౌరవించడానికి అంకితం చేయబడింది. ప్రపంచ రక్తదాతల దినోత్సవం రక్తదానం గురించి అవగాహన పెంచి, రక్తదానం చేయమని ప్రజలను ప్రోత్సహిస్తుంది. రక్తదానం చేయడం వల్ల పేద ధనిక అనే తేడాలేకుండా ప్రమాదంలో ఉన్న వ్యక్తి ప్రాణాలను కాపాడవచ్చు. ఇక రక్త దానం చేయడం వలన అనేక ఆరోగ్య లాభాలు కూడా ఉన్నాయి. రక్తదానం ద్వారా శరీరంలో కొత్త రక్తకణాలు ఉత్పత్తి అవుతాయి. ఇది హృదయ ఆరోగ్యానికి మంచిది. రక్త దానం చేయడం కూడా ఒక సామాజిక బాధ్యత. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు లేదా రక్తహీనతతో బాధపడుతున్నవారికి మీరు ఇచ్చే రక్తం ఒక వరం.

### అరటి పండు నల్లగా మారితే పారేస్తున్నారా?

# ఆగండి ప్రయోజనాలు తెలిస్తే షాక్ అవుతారు!

సాధారణంగా అరటిపండు అనగానే పచ్చిగా లేదా కొద్దిగా పండిన వాటిని తినడానికే చాలామంది ఇష్టపడతారు. కానీ, బాగా పండి, తొక్క నల్లగా మారిన అరటిపండ్లను పారేయడం చాలామంది చేస్తుంటారు. నిజానికి, నల్ల మచ్చలు ఏర్పడిన లేదా పూర్తిగా పండిన అరటిపండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని మీకు తెలుసా? పోషకాలు నిండిన ఈ పండ్లు సులభంగా జీర్ణమవుతాయి. వీటిని తినడం వల్ల కలిగే ప్రయోజనాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇప్పుడు ఒక లుక్కేద్దాం. పండిపోయిన అరటిపండ్లు తినడం సాధారణంగా మంచిదే, కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అయితే, కొన్ని విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. పండిపోయిన అరటిపండ్లు పోషకాలు నిండినవే, చాలా సందర్భాలలో తినడానికి సురక్షితమైనవే. మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి, ముఖ్యంగా మధుమేహం ఉన్నట్లయితే, ఎంత మోతాదులో తీసుకోవాలో చూసుకోవడం మంచిది. ఇలా మెత్తబడిన అరటిపండ్ల ప్రయోజనాలు, తినడం వల్ల కలిగే అనర్థాల గురించి తెలుసుకుందాం..

**సులభంగా జీర్ణం:** అరటిపండు పండిన కొద్దీ, దానిలోని పిండి పదార్థాలు చక్కెరగా మారతాయి. దీనివల్ల జీర్ణం చేసుకోవడం చాలా సులభం. బలహీనమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారికి ఇది మంచిది.

**యాంటీఆక్సిడెంట్లు అధికం:** బాగా పండిన అరటిపండ్లలో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి కణాల నష్టాన్ని నివారించడంలో సహాయపడతాయి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

**గుండె ఆరోగ్యానికి మంచిది:** వీటిలో పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి.

**మానసిక ప్రశాంతత:** పండిన అరటిపండ్లలో ట్రిప్టోఫాన్ అనే అమినో ఆమ్లం ఎక్కువగా ఉంటుంది. ఇది సెరోటోనిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది, తద్వారా ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తుంది, మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది.

**కండరాల నొప్పుల నుండి ఉపశమనం :** పొటాషియం అధికంగా ఉండటం వల్ల కండరాల నొప్పులు, తిమ్మిర్లను తగ్గించడంలో సహాయపడుతుంది.

**రొట్టెలు, స్మూతీలకు ఉత్తమం:** బాగా పండిన అరటిపండ్లు తీపిగా, మెత్తగా మారతాయి. ఇవి అరటిపండు బ్రెడ్, మఫిన్‌లు, స్మూతీలు వంటి వాటికి చాలా బాగుంటాయి. వాటి సహజ తీపి వల్ల అదనపు చక్కెర వేయాల్సిన అవసరం కూడా ఉండదు.



### ఎప్పుడు తినకూడదు/జాగ్రత్తలు:

**చక్కెర స్థాయిలు:** అరటిపండు పండిన కొద్దీ, దానిలోని పిండి పదార్థాలు చక్కెరగా మారతాయి. కాబట్టి, మధుమేహ వ్యాధిగ్రస్తులు లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవాలనుకునే వారు బాగా పండిన అరటిపండ్లను పరిమితంగా తీసుకోవాలి లేదా వాటికి బదులుగా కొద్దిగా పచ్చిగా ఉన్న అరటిపండ్లను ఎంచుకోవడం మంచిది.

**బరువు తగ్గాలనుకునే వారికి:** బాగా పండిన అరటిపండ్లలో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది కాబట్టి, బరువు తగ్గాలనుకునే వారు వీటిని ఎక్కువగా తీసుకోకపోవడం మంచిది.

**వాసన/శిలీంధ్రం:** పండు పూర్తిగా నల్లగా మారి, పులిసిన వాసన వస్తే, జిగురుగా మారితే లేదా దానిపై శిలీంధ్రం (ఫంగస్/బూజు) కనిపిస్తే వాటిని తినకూడదు.

**లోపల నల్లగా ఉంటే :** తొక్క నల్లగా ఉన్నప్పటికీ, లోపలి గుజ్జు పూర్తిగా నల్లగా, మెత్తగా మారితే వాటిని పడేయడం మంచిది.

# డిగ్రీ చివరి విడత అడ్మిషన్లు ప్రారంభం

రిజిస్ట్రేషన్లో బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వండి

డిగ్రీ కొత్త కోర్సులను సద్వినియోగం చేసుకోండి

అందుబాటులో బీఏ,బీకాం బిఎఫ్ఎస్ఐ, బీకాం టాక్సేషన్,బీకాం కంప్యూటర్స్, బీఎస్సీ ఎంపిసి,బిజెడ్సి కోర్సులు:

ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్



**బెల్లంపల్లి జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ నోటిఫికేషన్ ప్రకారం మూడవ అలాగే చివరి విడత డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.ఇప్పటికే రెండు విడుతల్లో డిగ్రీ సీట్ల కేటాయింపు జరగగా ప్రస్తుతం డిగ్రీ ప్రవేశానికి చివరి అవకాశం అందుబాటులో ఉందని వివరించారు. అన్ని హంగులతో కొనసాగుతున్న బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుత 2025-26 విద్యా సంవత్సరంలో నూతన కోర్సులు ప్రారంభమయ్యాయని, వాటిని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని కోరారు.దోస్త్ వెబ్సైట్ ద్వారా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లను అందజేస్తున్నామని తెలిపారు.

**ఈనెల 19 వరకు అవకాశం**

కాగ,మూడవ,చివరి విడత అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని...ఈనెల 19వ తేదీ వరకు కొనసాగుతుందని..ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.కళాశాలలో బిఏ,బీకాం,బీఎస్సీ ఎంపీసీ,బిజెడ్సి కోర్సులతో పాటు ఈ ఏడాది కొత్తగా బీకాం"బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్ ఇన్సూరెన్స్",బీకాం టాక్సేషన్ అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్,వైస్ ప్రిన్సిపాల్, దోస్త్ కోఆర్డినేటర్ మేడ తిరుపతి తెలిపారు.డిగ్రీ అడ్మిషన్ దోస్తు సందేహాలకు 9959269975 ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ ను సంప్రదించాలని తెలిపారు...

# "అవ్వకు బువ్వ"

-నిరుపేద వృద్ధులకు

-రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలోని జిరాయత్ నగర్ లోని విద్య హై స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన అవ్వకు బువ్వ కార్యక్రమంలో ప్రతినెల నిర్వహిస్తున్న "అవ్వకు బువ్వ" కార్యక్రమంలో భాగంగా రక్షా స్వచ్ఛంద సేవ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు 47 మందికి ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణీ చేశారు. అనంతరం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్ ఖాందేశ్ మాట్లాడుతూ అవ్వకు బువ్వ కార్యక్రమం ద్వారా పేద వృద్ధులకు తమ వంతు సహకారంగా ప్రతినెల ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నామని "మానవసేవయే మాధవసేవ" అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి విద్యా ప్రవీణ్, ఉపాధ్యక్షుడు విద్య గోపికృష్ణ పట్వారి, ఎస్ జి శ్రీకాంత్, కోశాధికారి గోనె శ్రీధర్, కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బేతుగంగాధర్, ఖాందేశ్ సత్యం, తులసి పట్వారి, మీర శ్రావణ్, సభ్యులు రాజు, గోక శరత్, సాయి, మోహన్, మహేష్, కళ్యాణ్, రాజేష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనానికి పాల్పడిన నిందితుడు అరెస్టు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించినట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ బోజ్జ మహేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 11వ తేదీన ఎల్లారెడ్డిలోని ముద్రకోల సత్యంకు చెందిన కిరాణా షాప్ పైన గోదాములోని షట్టర్ తాళాలు పగలగొట్టి లోపల ఉన్న కిరాణా వస్తువులను దొంగతనం చేసిన సంఘటనపై ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా, శనివారం ఉదయం 10 గంటల సమయంలో ఎస్ఐ ఎల్లారెడ్డి బొజ్జ మహేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఆ సమయంలో, ఒక వ్యక్తి అనుమానాస్పదంగా పారిపోవడానికి ప్రయత్నించగా అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా, తన పేరు కోడెనోళ్ల రాజు, తండ్రి పేరు లక్ష్మయ్య, నివాసం భిక్కనూర్ గ్రామం అని చెప్పాడన్నారు. అతను చేసిన పనిని ఒప్పుకున్నాడు 11వ తేదీ రాత్రి 11:30 గంటలకు ఎల్లారెడ్డి బస్టాండ్ పక్కన ఉన్న సత్యం కిరాణా షాప్ పైన గల గోదాములోకి రాయితో తాళాలు పగలగొట్టి ప్రవేశించి కిరాణా వస్తువులను దొంగలించినట్లు నిందితుడు రాజు ఒప్పుకున్నట్లు తెలిపారు.నిందితుడి వద్ద నుండి దొంగతనానికి సంబంధించిన వస్తువులు స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించబడినట్లు ఎస్ఐ ఎల్లారెడ్డి బొజ్జ మహేష్ తెలిపారు.

# నీట్ లో పవర్ కృపా నక్షత్ర కు జాతీయస్థాయిలో ర్యాంక్..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణానికి చెందిన పవార్ కృపా నక్షత్రకు దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్ కళాశాలలో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్షలో జాతీయస్థాయిలో 3050 ర్యాంక్ తెచ్చుకుంది. పవార్ ప్రవీణ్, పవార్ అంబికల కుమార్తె నీట్ లో ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కూతురు విద్య హైస్కూల్లో చదివి, హైదరాబాదులోని శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిందన్నారు. ఇంటర్ పూర్తి కాగానే నీట్ ప్రవేశ పరీక్షలో ర్యాంక్ సాధించడం పట్ల గర్వంగా ఉందన్నారు. కృపా నక్షత్రకు కాలనీవాసులు, పలువురు పెద్దలు అభినందించారు.

# పారదర్శక బదిలీలు బాధ్యతాయుత విధులకు పునాది

79 మంది హెూంగార్డులులి

63 మంది సివిల్ మరియు 07 మంది ఎంప్టీ సెక్షన్ ఏఆర్ కానిస్టేబుల్స్

20 మంది సివిల్ హెడ్ కానిస్టేబుల్స్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 14 (అఖండ భూమి న్యూస్):** 23 మంది అసిస్టెంట్ సబ్ఇన్‌స్పెక్టర్ల, (ఏఎస్సైలు) లకు కౌన్సిలింగ్ ద్వారా బదిలి ప్రక్రియ నిర్వహించిన జిల్లా ఎస్పియం. రాజేష్ చంద్ర ఐపిఎస్.గత 4-5 రోజులుగా కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్స్ వాడ సబ్ డివిజినల్ పరిధిలోని హెూంగార్డు నుంచి ఏఎస్ఐ స్థాయి వరకు బదిలీల ప్రక్రియను వ్యక్తిగతంగా అధికారులతో కౌన్సిలింగ్ ద్వారా, విల్లింగ్ స్టేషన్లు, స్పౌస్ ప్రిఫరెన్స్, సీనియారిటీ, ఆరోగ్య పరిస్థితులు, సేవా రికార్డుల ఆధారంగా పూర్తి పారదర్శకతతో ముగించినట్టు తెలిపారు.పారదర్శక బదిలీలతో పాటు ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి. ప్రజల మధ్య ఎల్లప్పుడూ విజిబుల్ పోలీస్ గా ఉండేలా శ్రమించాలి. నిబంధనలు పాటించకపోతే శాఖపరమైన చర్యలు తప్పవు. కొత్త స్థానాల్లో ప్రతి ఒక్కరు నూతన ఉత్సాహంతో, న్యాయసమ్మతంగా, ప్రజల పట్ల బాధ్యతతో విధుల్లో నిమగ్నం కావాలి" అని జిల్లా ఎస్పీ అన్నారు. వీటికి సంబంధించిన ఉత్తర్వులు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర జారీ చేశారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559